తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్

బుధవారం
2 సెప్టెంబర్ 2026

పేజీలు - 12



## సంక్షేమం, అభివృద్ధితో ప్రజల గుండెల్లో కాంగ్రెస్

- **వెయ్యి రోజుల్లో తెలంగాణ ప్రగతికి కొత్త బాట**
- **రైతు, మహిళ, పేద, యువత సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**
- **మీడియా సమావేశంలో ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే నాగరాజు**

**హనుమకొండ ప్రతినిధి సెప్టెంబర్ 1 (జనం సాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజుల ప్రజాపాలనను విజయవంతంగా పూర్తి చేసుకుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. మంగళవారం హనుమకొండ డీసీసీ భవన్ లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇనగాల వెంకట్ రామ్ రెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ మీడియా సమావేశానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం డాక్టర్ కడియం కావ్య ఎమ్మెల్యే నాగరాజు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాసంగి సీజన్‌లో 81 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి, ధాన్యం ఉత్పత్తిలో పంజాబ్‌ను అధిగమించి తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందన్నారు. మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని కావ్య అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఇప్పటివరకు రూ.11 వేల కోట్ల ప్రయాణ వ్యయం ఆదా అయిందన్నారు. గృహజ్యోతి ద్వారా 53 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా 43 లక్షల మంది మహిళలకు లబ్ధి చేకూరిందని తెలిపారు.మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు 4.50 లక్షల స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ ద్వారా రూ.60 వేల కోట్ల రుణాలు అందించామని చెప్పారు. మహిళా సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సుల నిర్వహణ వంటి అవకాశాలను కల్పిస్తున్నామని మిగతా 16లో..

## పేదల సామాజిక గౌరవానికి ప్రతీక రేషన్ కార్డు

- **పేదల ఆర్థిక భారాన్ని తగ్గించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం**
- **మంత్రి దనసరి అనసూయ సీతక్క**



ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 01(జనంసాక్షి) : పేదల సామాజిక గౌరవానికి నూతన రేషన్ కార్డు ప్రతీకగా నిలుస్తుందని, సంక్షేమ పథకాల ద్వారా పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం ఆర్డీఓ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి మంత్రి అనసూయ సీతక్క ములుగు, మల్లంపల్లి మండలాల లబ్ధిదారులకు క్యూఆర్ కోడ్‌తో కూడిన నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ములుగు మండలానికి 1,809, మల్లంపల్లి మండలానికి 621 చొప్పున మొత్తం 2,430 నూతన రేషన్ కార్డులను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ, రేషన్ కార్డులు లేని కారణంగా అర్హులైన పేదలు సన్నబియ్యం పథకానికి దూరం కావద్దనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం నూతన కార్డులను మంజూరు చేస్తోందని తెలిపారు. ఈ సంవత్సరంలో 12,802 నూతన రేషన్ కార్డుల ద్వారా 36,405 మంది కుటుంబ సభ్యులకు సన్నబియ్యం పథకం ప్రయోజనాన్ని అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 15 లక్షలకు పైగా నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసినట్లు వివరించారు.

మార్కెట్‌లో సన్నబియ్యం కొనుగోలు చేయడం పేద కుటుంబాలకు భారంగా మారిందని, రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం అందించడంతో ఆ కుటుంబాలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతోందని అన్నారు.

గతంలో పెద్ద పరిమాణంలో ఉండే రేషన్ కార్డులను తీసుకెళ్లడంలో ఇబ్బందులు ఉండేవని, ప్రస్తుతం జేబులో సులభంగా తీసుకెళ్లగలిగేలా స్మార్ట్ కార్డులను రూపొందించి అందిస్తున్నామని తెలిపారు. రేషన్ సరుకులు పొందడానికే కాకుండా వివిధ ధ్రువపత్రాల జారీ, ఆరోగ్యశ్రీ తదితర అవసరాలకు కూడా రేషన్ కార్డు ఉపయోగపడుతుందని అన్నారు. అర్హులైన పేదలకు ప్రాధాన్యమిస్తూ నూతన కార్డులను అందిస్తున్నామని, ఇంకా కార్డులు అందని అర్హులకు రానున్న రోజుల్లో అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

మారుమూల ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పింఛన్ల దరఖాస్తుల గడువును మరో 15 రోజులు పొడిగించినట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు సుమారు 4 లక్షల మంది పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను గుర్తిస్తామని తెలిపారు. అర్హులైన వారు తహసీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలు లేదా మీ సేవా కేంద్రాలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు అర్హులకు దరఖాస్తు ప్రక్రియలో సహకరించాలని కోరారు. ములుగు నియోజకవర్గానికి ఇప్పటివరకు 5 వేలకు పైగా ఇండ్లను లబ్ధిదారులకు అందించామని, ఇంకా అనేక పేద కుటుంబాలకు ఇండ్ల అవసరం ఉందని తెలిపారు. సర్వేలో గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలు ములుగులో మిగతా 16లో..

## అటవీ నుంచి గ్రామాలపై 'కోతుల దండయాత్ర'

- **కూరగాయ తోటలు ధ్వంసం..**
- **పంటలకు భారీ నష్టం..**
- **గ్రామస్తులపై దాడులు**

**కాటారం సెప్టెంబర్ 1 (జనం సాక్షి ):** నిజమైన బలమైన గ్రామీణ ప్రాంతాలు పంట పండితే రైతు డొక్కు నింపుకుని బతికే కాలం . రెక్కాడితే గాని కాలం గడవని, రోజులు ఈ ప్రాంతంలో ఆరుగాలం కష్టపడి పంట పండించి కుటుంబాన్ని బతికించుకుందామని సగటు జీవులు, పంట వేస్తా ఉంటే పంట నష్టం జరిగితే ప్రాంతం కరువైతే ఉపవాసం ఉండే రోజులు. ఎలాంటి ఆర్థికంగా బలపడక కేవలం ఈ సంవత్సరం పంట ఈ సంవత్సరానికి వచ్చిన దిగుబడితో కాలం వెళ్లదీస్తున్నారు. పిల్లల చదువులకు వ్యవసాయ పెట్టుబడులకు ఆరోగ్యానికి నానా ఇబ్బందులు పడుతూ కాలం వెలదీస్తున్నారు. ఇలాంటి పరిస్థితులు పంట పండగ ఉంటే ఉపవాసం ఉండే రోజులు వస్తాయని, జనసంచారంలో కోతులు గ్రామాలపై పడి పంట నష్టం చేస్తూ రైతుకు దుఃఖాన్ని మిగులుస్తున్నాయి. కాలం వెళ్లదీసిన రైతులపై దాడి చేస్తూ భయానికి వాతావరణ ని కల్పిస్తున్నాయి. కొన్నాళ్లకు ప్రజలపై తిరుగుబాటు చేస్తే ప్రజలే గ్రామాలు విడిచి వ్యవసాయ పనులకు వెళ్లలేక ఇంట్లో ఉండే పరిస్థితి నెలకొంటుంది. ప్రజాజీవనం స్పందించే చేసే కాలం ముందే ఉంటదని గ్రహిస్తున్నారు . ఇంటి వద్ద పెరట్లో గ్రామీణ ప్రజలు తనకిష్టమైన కూరగాయ పంటలు పండించుకుని స్వచ్ఛంగా తృప్తిగా తినే రోజులు, అలాంటివి రైతు కూడా ఆంధ్ర నుంచి వచ్చిన కూరగాయలు కొనుక్కునే పరిస్థితి దాపురించింది. రైతే కూరగాయలు మార్కెట్ కెళ్ళి సుదూర ప్రాంతం వెళ్లి కొని తెచ్చుకుంటున్నారు. ఈ పరిస్థితికి మొత్తం కారణం కోతుల బెడిద అని గ్రామీణ ప్రజలు మొత్తుకుంటున్నారు.



పరిస్థితి గ్రామీణ ప్రాంతాల్లో కోతుల బెడద రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. అటవీ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో గ్రామాల్లోకి వస్తున్న కోతుల గుంపులు కూరగాయ తోటలు, పలు వ్యవసాయ పంటలను నాశనం చేస్తూ రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయి. పంటలను కాపాడుకోవడానికి రైతులు రోజంతా పొలాల్లో కాపలా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అటవీ పరిసర గ్రామాల్లో కోతుల సంఖ్య గణనీయంగా పెరిగిందని స్థానికులు చెబుతున్నారు. గుంపులు గుంపులుగా గ్రామాల్లోకి చొరబడుతున్న కోతులు ఇళ్ల పరిసరాల్లోకి కూడా వచ్చి భయాందోళనకు గురిచేస్తున్నాయి. కూరగాయ తోటల్లోకి ప్రవేశించి పంటలను తినడంతో పాటు, మొక్కలను విరగ్గొట్టి పూర్తిగా ధ్వంసం చేస్తున్నాయని రైతులు వాపోతున్నారు. నెలల తరబడి కష్టపడి సాగు చేసిన పంటలు కళ్లముందే నాశనమవుతుండటంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

### పంటలకే కాదు.. ప్రజల భద్రతకూ ముప్పు

కోతుల బెడద ఇప్పుడు వ్యవసాయ నష్టాలకే పరిమితం కావడం లేదు. గ్రామాల్లో తిరుగుతూ ప్రజలపై తిరగబడటం, దాడి చేయడం, కొరికే ఘటనలు చోటుచేసుకుంటున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు వెళ్లడానికి భయపడుతున్న పరిస్థితి నెలకొంది. మహిళలు ఇళ్ల ముందు, పొలాల వద్ద ఒంటరిగా ఉండేందుకు కూడా మిగతా 16లో..

## రోడ్డు ప్రమాదాల నివారణకు అరైవ్ అలైవ్ స్పెషల్ డ్రైవ్

- **నెల రోజుల్లో 256 కేసులు నమోదు..**
- **జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్..**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనల అమలు, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన అరైవ్ అలైవ్ స్పెషల్ డ్రైవ్లో భాగంగా ఆగస్టు 1 నుండి 31 వరకు భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ జిల్లా పోలీసు శాఖ, రవాణా శాఖ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన ఈ ప్రత్యేక డ్రైవ్లో వాహనాల పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగం తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించినట్లు తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వాహనదారులపై మోటారు వాహనాల చట్టం ప్రకారం చలాన్లు విధించడంతో పాటు, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాహనాలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు చేపట్టడం జరిగిందని చెప్పారు. ఆగస్టు 1 నుండి 31 వరకు నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్లో మొత్తం 256 కేసులు నమోదు చేయగా 187 మోటారు వాహనాలు, 69 గూడ్స్ క్యారియర్ మిగతా 16లో..

# కాంగ్రెస్ వైఫల్యాలపై సమరభేరి..

### వారంపాటు నియోజవర్గ వ్యాప్తంగా నిరసనలు.. కార్యకర్తలకు చల్లా ధర్మారెడ్డి పిలుపు.



**పరకాల,సెప్టెంబర్01,(జనం సాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా ఎన్నికల హామీల అమలులో ఘోరంగా విఫలమైందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో నిర్లక్ష్యాన్ని ఎండగట్టేందుకు బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్తంగా వారంపాటు నిరసన కార్యక్రమాలు చేపట్టనుందని తెలిపారు. మంగళవారం హన్మకొండలోని తన క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశమైన ధర్మారెడ్డి.. ప్రభుత్వ వైఫల్యాలపై 2న చార్జ్‌షీట్ విడుదల చేసి నియోజకవర్గాల్లో ధర్నాలు, 3న రైతు సదస్సులు, 5న యూత్ ర్యాలీలు, 6న సింగరేణి మైన్స్ వద్ద నిరసనలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 'కాంగ్రెస్ బాకీ కార్డులు'ను ఇంటింటికీ పంపిణీ చేసి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రజలకు గుర్తుచేస్తామని పేర్కొన్నారు.రైతు, యువత, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ల పేరుతో కాంగ్రెస్ ప్రజలను మభ్యపెట్టిందని ఆరోపించారు. రైతులకు యూరియా కొరత, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు రూ.4 వేల పింఛన్ హామీ అమలు కాకపోవడం వంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.కేసీఆర్ హయాంలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు సాగిందని, కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం సంక్షోభంలోకి నెట్టబడిందని ధర్మారెడ్డి విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్ష నేతలపై కక్షసాధింపు ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజలకు సమాధానం చెప్పే వరకు బీఆర్ఎస్ ప్రజాపోరాటం కొనసాగుతుందని చల్లా ధర్మారెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఆచరణాత్మక విద్యతోనే సృజనాత్మకత

- పదో తరగతి పరీక్షలకు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా సిద్ధం కావాలి
- పీఏసీఎల్ భూ బాధితుల వివరాలు సమగ్రంగా సేకరించాలి: కలెక్టర్ భవేష్ మిశ్రా



**నిర్మల్ బ్యూరో, సెప్టెంబరు 1: (జనంసాక్షి )** ఆచరణాత్మక విద్యతోనే విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. మంగళవారం తానూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేసి తరగతి గదులు, వసతిగృహం, పరిసరాలను పరిశీలించారు. పరిశుభ్రత పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వంద శాతం ఉండేలా చూడాలని, గడువులోగా సిలబస్ పూర్తి చేయాలని సూచించారు. పదో తరగతి పరీక్షలకు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేయాలని, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు.

**విద్యార్థులతో ముఖాముఖి**

పదో తరగతి విద్యార్థినులతో మాట్లాడి వసతులు, భోజనం, చదువులో ఇబ్బందులను తెలుసుకున్నారు. బోర్డుపై గణిత లెక్కలు రాయించి వారి సామర్థ్యాన్ని పరిశీలించారు. సరైన సమాధానాలు చెప్పిన వారికి పెన్నులు అందించారు. రోజువారీ చదువుకు ప్రణాళిక రూపొందించుకుని, సందేహాలను ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు.

**పీఏసీఎల్ బాధితుల వివరాలు సేకరించాలి**

తానూరు మండలం మొగిలి గ్రామంలో పీఏసీఎల్ భూ బాధిత రైతులతో కలెక్టర్ సమావేశమయ్యారు. వారి వివరాలను సేకరించి సమగ్ర నివేదిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే భూముల సర్వే నిర్వహించి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. సమస్యాత్మక గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి త్వరగా పరిష్కార మార్గాలు అన్వేషిస్తామని హామీ ఇచ్చారు. మొగిలి గ్రామ రోడ్ల మరమ్మతులపై వచ్చిన వినతిని పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం విఠలేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసీల్దార్ మహేందర్‌నాథ్, ఎంపీడీవో శ్రీధర్, ఏఎంసీ ఛైర్మన్ షిండే ఆనంద్‌రావు పటేల్, మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, సర్పంచ్ ఉష, ఉపసర్పంచ్ నితిన్, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# బూసిమెట్టగ్రామంలో ఎంపీడీవో పర్యటన

- పలుఅభివృద్ధి పనుల వేగవంతం చేయాలని ఆదేశం
- పారిశుధ్యం, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి

**జైనూర్, సెప్టెంబర్ 1(జనం సాక్షి)** మండలం,బూసిమెట్ట, గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కృష్ణవేణి ఆదేశించారు.



మంగళవారం, రోజున ,సందర్శించిన మండల పరిధిలోని బూసిమెట్ట గ్రామంలో ఆయన ఆకస్మికంగా పర్యటించి పలు అభివృద్ధి పనులను, ప్రభుత్వ సంస్థలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలోని వీధుల్లో పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా లీకేజీలను తక్షణమే అరికట్టాలని సిబ్బందిని ఆదేశించారు. రికార్డులను తనిఖీ చేసి, నిర్దేశిత ప్రమాణాల ప్రకారం పనులు నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. పాఠశాలలో సందర్శించి విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన నాణ్యత, రికార్డులను పరిశీలించి చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని నిర్వాహకులకు దిశానిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించారు పేదవారికి ఇందిరమ్మ ఇల్లు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు అనంతరం గ్రామ సర్పంచ్ ఆత్రం సింధు నగేష్ ఎంపీడీవో కృష్ణవేణి, సాలువతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆత్రం సింధు నగేష్ ఉపసర్పంచ్ పార్వతి, హౌసింగ్ ఏఈ సందీప్‌కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వెల్లంపల్లి గ్రామంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**పరకాల,సెప్టెంబర్01,(జనం సాక్షి):** పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి జన్మదిన వేడుకలను వెల్లంపల్లి గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మచ్చ మహేందర్, ఉప సర్పంచ్ రావుల విజయ విజేందర్, మాజీ సర్పంచ్ నలుబోల కృష్ణయ్య , మాజీ వీఁుజ కొత్తపల్లి రవి గారితో పాటు గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ప్రజా సంక్షేమం మరియు నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. ఎమ్మెల్యే ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.

# పెద్ది యాది సభకు అధిక సంఖ్యలో తరలిరావాలి

### బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి



**నల్లబెల్లి, సెప్టెంబర్ 01 ( జనంసాక్షి ):** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, దివంగత నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత పెద్ది సుదర్శన్‌రెడ్డి స్మారకంగా నిర్వహించనున్న 'పెద్ది యాది' సభకు విద్యావంతులు, తెలంగాణ ఉద్యమకారులు, ఉద్యమ నాయకులు, జేఏసీ నాయకులు, పెద్ది అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నల్లబెల్లి మండల అధ్యక్షుడు డా. బానోత్ సారంగపాణి మంగళవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తన మాట్లాడుతూ తెలంగాణ పూర్వ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో ఈ సభను బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పెద్ది సుదర్శన్‌రెడ్డి చేసిన సేవలను స్మరించుకుంటూ ఈ 'పెద్ది యాది' సభను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సభకు జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయికి చెందిన పలువురు ప్రముఖులు హాజరుకానున్నారని సారంగపాణి పేర్కొన్నారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి అభిమానులు, తెలంగాణ ఉద్యమంతో అనుబంధం ఉన్న ప్రతి ఒక్కరూ సభకు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# అగ్నిప్రమాద బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ



**బోథ్ సెప్టెంబర్01(జనంసాక్షి)** సోనాల మండలంలోని ఫుల్సింగ్ నాయక్ తాండలో షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోయిన రాథోడ్ గులాబ్ సింగ్, రాథోడ్ జోర్ సింగ్ ఇళ్లను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మంగళవారం పరిశీలించారు. బాధిత కుటుంబాలను పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని భరోసా కల్పించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపీడీవో, మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు స్వామి, మాజీ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ బాబులాల్‌తో పాటు మండల నాయకులు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# పనుల గుర్తింపుపై గ్రామసభ



**బోథ్ సెప్టెంబర్01 (జనంసాక్షి)** ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం కరత్వాడ గ్రామపంచాయతీలో సర్పంచ్ దుర్వ విశ్వేశ్వర్ రావు అధ్యక్షతన వికసిత్ భారత్ గ్రామీణ్ రోజ్‌గార్ అజీవిక మిషన్ (గ్రామీణ్) 2027--28 సంవత్సరానికి సంబంధించిన పనుల గుర్తింపు కోసం గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించి, ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులను గుర్తించారు. కార్యక్రమంలో ఈసీ మధుకర్, పంచాయతీ కార్యదర్శి సమ్రిన్ సుల్తానా, ఉపసర్పంచ్ ద్యాగల గంగరాణి, ఎఫ్ఏ మండాడి రాము, వార్డు సభ్యులు దేశం భీమాలింగు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యోగులు ఉపాధ్యాయులు సిపిఎస్ రద్దు కోసం నిరసన



**నెరడిగొండ సెప్టెంబర్1(జనంసాక్షి):** కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చేసి ఒపిఎస్ ను అమలు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆడే నూర్ సింగ్ పేర్కొన్నారు. మంగళవారం రోజున టీజేఈజెఏసి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్ ను ప్రభుత్వం వెంటనె అమలు చెయ్యాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల పెండింగులో ఉన్న ఆరు డీఏ లను వెంటనే విడుదల చేయాలని, పెన్షన్ పెండింగ్ బిల్లులను కనీసం నెలకు 2వేల కోట్ల చొప్పున చెల్లించాలని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్ ప్రభుత్వం అమలు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో వివిధ సంఘాల ఉద్యోగులుఉపాధ్యాయులు గెజిటెడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్ నోటీసులు అందుకున్నవారు
## సరైన ధ్రువీకరణ పత్రాలు అందజేయాలి

### తహసీల్దార్ సతీష్ కుమార్ శర్మ



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 01(జనంసాక్షి):** సర్ 2 ప్రక్రియలో భాగంగా క్యాతనపల్లి మున్సిపాలిటీ బూత్ నంబర్ 59లో ఓటర్లకు నోటీసుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మందమర్రి తహసీల్దార్ సతీష్‌కుమార్ శర్మ నోటీసులు అందజేశారు. 2002 ఓటర్ల జాబితా ప్రకారం తల్లిదండ్రుల పేర్లు, వయస్సు, ఇంటిపేరు తదితర వివరాల్లో వ్యత్యాసాలు ఉన్న ఓటర్లకు ఎన్నికల సంఘం తరపున నోటీసులు జారీ చేస్తున్నట్లు తహసీల్దార్ తెలిపారు. నోటీసులో సూచించిన మేరకు సంబంధిత ఓటరు, తల్లిదండ్రులకు సంబంధించిన ఆధార పత్రాలను నిర్ణీత గడువులోగా బీఎల్ఓలకు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో 18వ వార్డు కౌన్సిలర్ పల్లె శ్రీదేవి, మాజీ పట్టణాధ్యక్షుడు పల్లె రాజు, పట్టణ ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్, బీఎల్ఏలు అంతడుపుల నాగరాజు, రాజన్న, ఇబ్రహీం, మహిళా నాయకులు పుష్ప, రాజేశ్వరి, ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

## కుల వివక్షకు నిదర్శనం బీజేపీ : బోథ్ కాంగ్రెస్

**బోథ్ సెప్టెంబర్ 01(జనంసాక్షి)**ఏఐసీసీ అధ్యక్షులు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే సభ వేదికను గంగాజలంతో శుద్ధి చేసిన బీజేపీ నాయకులపై చర్యలు తీసుకోవాలని మంగళవారం కాంగ్రెస్ నాయకులు బోథ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మార్కెట్ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ మాట్లాడుతూ ఖర్గే దళిత నాయకుడు కావడంతోనే ఈ విధంగా వ్యవహరించారని, ఇది కుల వివక్షకు నిదర్శనమని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఈ ఘటన దళితుల ఆత్మగౌరవాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని కించపరిచేలా ఉందని పేర్కొన్నారు. బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ భోజన్న, ఎస్సీ సెల్ అధ్యక్షుడు అడిగే ఆశన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతీ యువకులు లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలి

### బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**బోథ్ (సొనల) సెప్టెంబర్ 01(జనంసాక్షి)** మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన పుస్తక పఠన కేంద్రం (లైబ్రరీ), పోస్టాఫీసు భవనాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత పుస్తక పఠనం ద్వారా జనరల్ నాలెడ్జ్ పెంపొందించుకోవచ్చన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, లైబ్రరీలో ఎక్కువ సమయం కేటాయించాలని సూచించారు. ఎంతో కష్టపడి సోనాల మండలాన్ని సాధించామని, ప్రజలంతా చేయి చేయి కలిపి సోనాల అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు స్వామి, స్థానిక సర్పంచ్ బిందుజా సుధీర్ రెడ్డి, బీఆర్ఎస్ సోనాల పట్టణ అధ్యక్షుడు చిన్నయ్యతో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో కార్మికుల నల్ల బ్యాడ్జీల నిరసన



**తాండూర్, సెప్టెంబర్ 01(జనం సాక్షి)** సింగరేణి పరిధిలోని గోలేటి వర్క్‌షాప్ మరియు గోలేటి స్టోర్స్ వద్ద తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. సింగరేణిలో అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి కార్మికుడికి న్యాయం చేయాలని, మెడికల్ బోర్డుల నిర్వహణను తక్షణమే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు నినదించారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ మంగిలాల్, ఏరియా ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెంకటేష్, పిట్ సెక్రెటరీలు శ్రీనివాస్, గణపతి రమేష్‌లు మాట్లాడుతూ.. తీవ్ర అనారోగ్య సమస్యలతో విధులకు రాలేకపోతున్న కార్మికుల పట్ల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ప్రస్తుతం మెడికల్ బోర్డుల ప్రక్రియ చాలా ఆలస్యంగా సాగుతోందని, దీనివల్ల బాధితులకు సకాలంలో న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నెలకు కనీసం మూడు మెడికల్ బోర్డులను నిర్వహించి ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. తీవ్ర అనారోగ్యంతో ఉన్న కార్మికులను మెడికల్ బోర్డు ద్వారా 'మెడికల్ అన్‌ఫిట్'గా ప్రకటించి, వారి వారసులకు కారుణ్య నియామకాల కింద డిపెండెంట్ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని స్పష్టం చేశారు. ప్రస్తుత గుర్తింపు కార్మిక సంఘాలు యాజమాన్యానికి తొత్తులుగా మారాయని, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక పరిపాలనలో పూర్తిగా విఫలమవడం వల్లే సాధారణ కార్మికులకు తీరని నష్టం జరుగుతోందని వారు తీవ్రంగా ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అఫ్రోజ్, సురం వెంకటేశ్వర్లు, సురేష్, వైకుంఠం, లక్ష్మీనారాయణ, రసూల్ మరియు గోలేటి పరిధిలోని కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

## భూముల రి సర్వేపై సమీక్ష జరిపిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ )వి. రాములు



**భీమిని ఆగస్టు 1 జనం సాక్షి** మండలంలో చేపట్టిన భూముల రీ సర్వే పనులను మంగళవారం మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వి.రాములు అధికారులతో కలిసి సమీక్షించారు. రిసర్వే పనులను త్వరత కట్టిన పూర్తి చేయాలని మండల సర్వేయర్ మరియు రెవెన్యూ ఇన్స్పెక్టర్ లకు సూచించారు. సర్వేలో ఎలాంటి అలసత్వాన్ని ప్రదర్శించకుండా సక్రమంగా పూర్తి చేయాలని సూచించారు మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద చిన్న తిమ్మాపూర్ తంగళ్ళపల్లి లో చేపట్టిన రీ సర్వే పనులు 80 శాతం వరకు పూర్తయ్యాయని 20% రీ సర్వే పనులు పూర్తవుతాయని అన్నారు రీ సర్వే రికార్డులను పరిశీలించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. మొట్టమొదటగా పైలెట్ ప్రాజెక్టులో భాగంగా తంగళ్ళపల్లిలో నిర్వహించిన 80% వరకు పూర్తయిందని మరో నాలుగు రెవెన్యూ గ్రామాల్లో రీసర్వే త్వరలో ప్రారంభం కానుంది అని అన్నారు. రీ సర్వే చేపట్టబోయే గ్రామాలు రామారావు పేట కమలాపూర్ పోతేపల్లి గ్రామాల్లో సర్వే చేపట్టడం జరుగుతుందని. ఈ సర్వే ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని. సర్వే రికార్డులను డిజిటలైజేషన్ చేయడం జరుగుతుందని రాబోయే తరాలకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సర్వేను రోవర్ మిషన్ ద్వారా నిర్వహించడం జరుగుతుందని దీని కచ్చితంగా భూముల సర్వే కొలతలు సరైన పద్ధతిలో రికార్డు అవుతాయని దీని ద్వారా భూములకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా తయారవుతాయని అన్నారు. సర్వే పూర్తయిన తర్వాత ఏమైనా లోటుపాట్లు ఉంటే వాటిని గుర్తించి డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతుందని. 2025 భూభారతి చట్టంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని దీని ద్వారా రైతులకు మేలు చేకూరుతుందని అన్నారు. రీ సర్వే పనులను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో పొందుపరుస్తూ పనులు పూర్తయ్యేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ భూ సర్వే వల్ల భూముల తగాదాలు 70 శాతం వరకు తగ్గిపోతాయని అన్నారు. అధికారులు ఎక్కడ అలసత్వం వహించకుండా పనులను చేయాలని అధికారులను ఆదేశించారు అదనపు కలెక్టర్ వెంట తహసిల్దార్ బికర్నదాస్ ఆర్ ఐ వి కిషన్ రావు మండల సర్వే శ్రీనివాస్ రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేసి పకడ్బందీగా చేపట్టాలి: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 1, (జనంసాక్షి)** ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. మంగళవారం బెల్లంపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి సందర్శించి భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో పాఠశాలలో చేపట్టిన భోజనశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. బెల్లంపల్లి మండల కేంద్రంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని చాకేపల్లి గ్రామంలో మండల తహసిల్దార్ కృష్ణ, సర్వే అధికారులు తో కలిసి రీ సర్వే ప్రక్రియను ప్రారంభించారు. ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి చట్టంను తీసుకువచ్చి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని , భూ సమస్యల శాశ్వత పరిష్కారంలో భాగంగా రీ-సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 11 నాన్ కడస్టల్ గ్రామాలు, 70 కడస్టల్ గ్రామాలు మొత్తంగా 81 గ్రామాలు రీ -సర్వేకు ఎంపిక చేశామని, తెలంగాణ సర్వే మరియు బౌండరీ చట్టం ప్రకారం రీ -సర్వే నిర్వహించడం జరుగుతుందని, చట్టం గురించి అవగాహన కలిగి ఉండి, క్షేత్రస్థాయిలో అమలు చేయాలని అన్నారు. గ్రామసభల ద్వారా పట్టదారులకు సమాచారం అందించాలని, మొదట గ్రామసభ నిర్వహించి ప్రజలకు సమాచారం అందించి గ్రామ సరిహద్దును నిర్ణయించాలని, గ్రామ కంఠం, ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, అటవీ సంబంధిత భూములను సాధారణ సర్వేయర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, జిపిఓల ఆధ్వర్యంలో గుర్తించాలని తెలిపారు. తదుపరి సర్వే బృందంతో పాటు రెవెన్యూ బృందాలు ఏర్పాటు చేసి సర్వే నిర్వహించడం, సర్వే సమయంలో ఖచ్చితంగా ఫీల్డ్ రిజిస్టర్ నిర్వహించాలని, సంబంధిత జిపిఓలు అందుబాటులో ఉండి వివరాలను రికార్డు చేయడం ద్వారా క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కరణ సులభతరం అవుతుందని తెలిపారు. ప్రతి బృందం లక్ష్యానికి అనుగుణంగా కార్యాచరణ రూపొందించుకొని సర్వే పనులను పూర్తి చేయాలని తెలిపారు. గ్రామాల హద్దుల నిర్ధారణకు సంబంధించిన సమాచారం సర్పంచులు, రైతులకు అందించాలని, రీ-సర్వే ప్రక్రియలో ప్రజల సహకారం తీసుకుని పారదర్శకంగా పనులను పూర్తి చేయాలని తెలిపారు. రీ-సర్వేకు సంబంధించి నిర్ణీత ప్రొఫార్మాలో ఫారాలు అందుబాటులో ఉన్నాయని, నిబంధనల ప్రకారం సక్రమంగా పూర్తి చేసి రికార్డులను సిద్ధం చేయాలని సూచించారు. జీపీఓలు భూములకు సంబంధించిన రెవెన్యూ రికార్డులను సక్రమంగా సిద్ధం చేసి, రీ-సర్వేకు అవసరమైన సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఆయన వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

# భూ రీ-సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- 70 గ్రామాల్లో ప్రణాళికాబద్ధంగా సర్వే పనులను వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు



**ములుగు ప్రతినిధి,సెప్టెంబర్ 01(జనంసాక్షి).** ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా భూ రీ-సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, అధికారులు బాధ్యతాయుతంగా నిర్దేశిత పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జీతో కలిసి జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లతో భూ రీ-సర్వే, భూభారతి తదితర రెవెన్యూ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో భూ రీ-సర్వే పనులను ప్రణాళికాబద్ధంగా వేగవంతం చేయాలని సూచించారు. గ్రామాల వారీగా కార్యాచరణ రూపొందించుకొని, దాని ప్రకారం పనులు పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియను పర్యవేక్షిస్తూ, కొలతలు, భూ వివరాల నమోదులో పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రామచంద్రపురం గ్రామంలో రీ-సర్వే ప్రక్రియను పూర్తి చేసి, రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీకి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. సంబంధిత రికార్డులు, రైతుల వివరాలను పక్కాగా పరిశీలించి పంపిణీకి సిద్ధం చేయాలన్నారు. భూభారతి, సాదా బైనామాలకు సంబంధించిన దరఖాస్తులను ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు పారదర్శకంగా రెవెన్యూ సేవలు అందిస్తూ, భూ సమస్యల పరిష్కారంలో అనవసర జాప్యం లేకుండా చూడాలన్నారు. అధికారులు తమ పరిధిలో చేపట్టాల్సిన పనులకు స్పష్టమైన ప్రణాళికలు రూపొందించుకొని, నిర్దేశించిన గడువుల్లో లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవో కృష్ణవేణి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్, అన్ని మండలాల తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రావాలి

- గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజనాల శ్రీహరి
- రేవంత్ 1000 రోజుల పాలన-1000 కిలోల ఉల్లిగడ్డ పంపిణీ




**వరంగల్ బ్యూరో, సెప్టెంబరు 01( జనం సాక్షి)**కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి 1000 రోజుల పరిపాలన సందర్భంగా పేద ప్రజలకు ఉచితంగా 1000 కిలోల ఉల్లిగడ్డ పంపిణీ కార్యక్రమాన్ని వరంగల్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. అసలే ఉల్లిగడ్డ ధరలు పెరుగుతున్న క్రమంలో ఉచితంగా ఉల్లిగడ్డలు అందిస్తుండటంతో పేద ప్రజలు బారులు తీరి నిలబడటం కనిపించింది. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణం, 53 లక్షల కుటుంబాలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్,43 లక్షల కుటుంబాలకు 500 లకే గ్యాస్ సిలిండర్లు, మహిళా సంఘాలకు 60,487 కోట్లు భారీ రుణాలు, ఆర్థిక సాయం. మహిళా సంఘాలకు 1,900 కోట్లు వడ్డీ రాయితీ రుణాలు, ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మహిళలకు 5 లక్షల ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజనాల శ్రీహరి తో పాటు పోలిపాక ప్రసాద్, డిసిసి కార్యదర్శి మధు, అంకతి రాజేందర్, గుర్రం కోటేశ్వర్, ప్రభాకర్, విజయ, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి అమ్మవారికి చీరే సారే సమర్పణ

- శ్రీ శక్తి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భజన, ర్యాలీ
- కోలాటం, భక్తి పాటలతో అలరించిన మహిళ భక్తులు



**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 01 (జనం సాక్షి)** కరీంనగర్ జిల్లాలోని శ్రీ శక్తి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం వరంగల్ నగరంలోని చారిత్రక శ్రీ భద్రకాళి అమ్మవారికి చీరే సారే సమర్పణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్ సెంటర్ నుండి భద్రకాళి అమ్మవారి దేవాలయం వరకు 250 మంది మహిళ భక్తులు శ్రీ భద్రకాళి అమ్మవారి విగ్రహాన్ని పట్టుకొని కోలాటం, భక్తి పాటలు భజనలతో అలరించారు. ర్యాలీగా వచ్చిన భక్తులు శ్రీ భద్రకాళి అమ్మవారికి చీరే సారే సమర్పించి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. సందర్భంగా ట్రస్ట్ కార్యదర్శి రజిత మాట్లాడుతూ మొదటిసారిగా తమ శ్రీ శక్తి సేవా ట్రస్టు ద్వారా పవిత్ర శ్రావణమాసంలో భద్రకాళి అమ్మవారికి చీరే సారి సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. వర్షాలు పడాలని రైతులకు చక్కని పంటలు పండాలని ఈ సందర్భంగా అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. కోఆర్డినేటర్ స్వర్ణ మాట్లాడుతూ ఎంతో శక్తి స్వరూపిణి అయినటువంటి శ్రీ భద్రకాళి అమ్మవారిని శ్రావణమాసంలో దర్శించుకుని చీరే సారే సమర్పించడం వల్ల ప్రజలందరికీ మంచి జరుగుతుందని నమ్మకంతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఆలయ నిర్వాహకులు తమకు ఎంతగానో సహకరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయిని ఐలేందర్, సుధాకర్, స్వప్న, వనజ, సౌజన్య, ప్రేమలత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల డిమాండ్ల సాధనకు ధర్నా బాట



**దేవరుప్పుల, సెప్టెంబర్ 1 (జనం సాక్షి):** ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ౹ా౼ఖ-టూ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే ధర్నాకు దేవరుప్పుల మండలం నుండి. మండల అధ్యక్షుడు గోలి తిరుపతిరెడ్డి, కార్యదర్శి ఓడపల్లి ప్రవీణ్ ఆధ్వర్యంలో 51 ఉపాధ్యాయులు .తరలివెళ్లారు పాత పెన్షన్ పునరుద్ధరణ, ౹ా౼జ అమలు, పెండింగ్‌లో ఉన్న 6 డీఏలు మంజూరు, +ా నం.25 సవరణ, ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుల నియామకం, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు అంబటి ఆంజయ్య, పసునూరి సోమరాజు,దోసపాటి శ్రీనివాస్, శోభారాణి, జిల్లా బాధ్యులు మెతుకు రాజు, , మండల కార్యవర్గ సభ్యులు మదన్మోహన్ రెడ్డి, సుహాసిని, తాటి జ్యోతి, రాధిక, కల్యాణి, సునీత, లలిత, వినోద, పద్మ, అనిత, శంకర్, వెంకన్న, చందూలాల్, ఖాజా, కిరణ్ ,పాండ్యా, రామన్న, జీవన్, ఆంజనేయులు, నరేష్, రాజన్న, శ్రీశైలం, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ 14 వేల కోట్ల బకాయిలు వెంటనే ప్రభుత్వము చెల్లించాలి



**ఆత్మకూర్, సెప్టెంబర్ 1 (జనం సాక్షి):** హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలం ఆధ్వర్యంలో మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమంలో భాగంగా ముప్పై లక్షల మంది విద్యార్థుల యొక్క పద్నాలుగు వేల కోట్ల పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ మమత కి విజ్ఞాపన పత్రం ఇవ్వడం జరిగింది.హనుమకొండ జిల్లా నాయకులు మైదం రవి మాట్లాడుతూ,ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను విడుదల చేయాలని ప్రభుత్వం వెంటనే ఉత్తీర్ణత పొందిన విద్యార్థుల సర్టిఫికేట్లు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా ఇవ్వాలని, అదేవిధంగా ఆలస్యం రావడం వల్ల విద్యార్థుల చదువులకు తీవ్ర ఆటంకం కలిగి మధ్యలోనే ఆగిపోతున్నాయి. కొందరు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మొత్తంగా ఈ ప్రభావం పడింది. ఇంతటి దుర్భర పరిస్థితిని బీసీ ఎస్సీ ఎస్టీ, పేద విద్యార్థులు ఎదుర్కొంటున్నారు. మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు ఎస్.కె సలీం పాషా, మండలాధ్యక్షులు, బాగజీ రజినీకాంత్ , మండల నాయకులు రాదరపు రాజు , మడిసి జశ్వంత్, ఎస్.కె కమల్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జల్లి గ్రామానికి పోస్ట్ మాస్టర్‌ను నియమించాలి




**చెన్నారావుపేట, సెప్టెంబర్ 1 ( జనం సాక్షి ):** మండలంలోని జల్లి గ్రామానికి శాశ్వత (పర్మనెంట్) పోస్ట్ మాస్టర్‌ను నియమించి గ్రామస్తుల ఇబ్బందులను తొలగించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్, చెన్నారావుపేట మండల ప్రధాన కార్యదర్శి నూనె తిలక్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జల్లి గ్రామంలో గత నెల రోజులుగా పోస్ట్ మాస్టర్ లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వృద్ధాప్య పింఛన్ దారులు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా డబ్బులు పొందే కూలీలు తమ డబ్బులు సకాలంలో అందక కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.గత వారం రోజులుగా ఇంచార్జిగా ఉన్న పోస్ట్ మాస్టర్ కూడా గ్రామానికి రావడం లేదని ఆయనకు ఫోన్ చేసినా ఎత్తడం లేదని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత పోస్టల్ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి జల్లి గ్రామానికి శాశ్వత పోస్ట్ మాస్టర్‌ను నియమించి గ్రామీణ ప్రజల, వృద్ధుల సమస్యలను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి జన్మదిన వేడుకలు




**పరకాల,సెప్టెంబర్01,(జనం సాక్షి):** పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి జన్మదిన వేడుకలు నియోజకవర్గంలోని అన్ని మండలాలు, డివిజన్ల పరిధిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి ఎమ్మెల్యే ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.అనంతరం పలుచోట్ల బైక్ ర్యాలీలు,అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి, కేక్ కట్ చేసి ఎమ్మెల్యే జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.రాబోయే రోజుల్లో కూడా ప్రజాసేవలో మరింత విజయవంతంగా ముందుకు సాగాలని, పరకాల నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## పదవీ విరమణ సందర్భంగా
## ఎస్సై -3 ఈశ్వరయ్యకు ఘన సన్మానం



**చిట్యాల, సెప్టెంబర్ 1 ( జనం సాక్షి):** చిట్యాల పోలీస్ స్టేషన్‌లో ఎస్సై-3గా విధులు నిర్వర్తించిన ఈశ్వరయ్య పదవీ విరమణ పొందిన సందర్భంగా మంగళవారం స్టేషన్ ఆవరణలో ఘనంగా వీడ్కోలు సభను నిర్వహించారు.ఈ సందర్భంగా చిట్యాల సీఐ వై. సతీష్ , చిట్యాల ఎస్సై పోచంపల్లి సతీష్ కలిసి ఈశ్వరయ్యను శాలువాతో ఘనంగా సత్కరించారు.
ఈ సందర్భంగా సిఐ వై. సతీష్ మాట్లాడుతూ... పదవీ విరమణ అనేది ప్రతి ఉద్యోగి విధుల్లో ఒక భాగమని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో 37 సంవత్సరాల పాటు ఎంతో నిబద్ధతతో, క్రమశిక్షణతో విశిష్ట సేవలందించిన ఈశ్వరయ్య సేవలను ఆయన కొనియాడారు. సుదీర్ఘ కాలం పాటు ప్రజలకు, శాఖకు అందించిన సేవలను అభినందిస్తూ, వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రశాంతంగా గడవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై పోచంపల్లి సతీష్, కానిస్టేబుల్‌లో రాజు, లాల్ సింగ్, రంజిత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లిలో బిఎస్పి జిల్లా కార్యాలయం ప్రారంభం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జోన్ చీఫ్ కో ఆర్డినేటర్ దాగిల్ల దయానంద్ రావు, విశిష్ట అతిథిగా వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి బస్కే నాగరాజు హాజరయ్యారు. జిల్లా అధ్యక్షులు సదానందం మురారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సదానందం మాట్లాడుతూ జిల్లాలోని బహుజనుల సమస్యలపై నిరంతరం పోరాటానికి తాము సిద్ధంగా ఉన్నామని, రాజ్యాంగాన్ని రక్షించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. జిల్లాలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని అన్నారు. పార్టీ నిర్మాణంలో నిమగ్నమై పనిచేస్తున్నామని, రానున్న రోజుల్లో జిల్లాలో జరిగే ప్రతి ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ పోటీ చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, బిఎస్పి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాత పెన్షన్ అమలు చేయాలని నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం ఓపిఎస్ ను అమలు చేయాలని తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. సెప్టెంబర్ 1వ తేదీని పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఐడిఓసి భూపాలపల్లి వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన, మహాధర్నా నిర్వహించారు. టిజిఇజెఎసి జిల్లా చైర్మన్ బూరుగు రవికుమార్, సెక్రటరీ జనరల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాల ప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ బూరుగు రవికుమార్ మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ 1 నుంచి నియమితులైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు సిపిఎస్ విధానం తీవ్ర అన్యాయం చేస్తోందని, సిపిఎస్ వల్ల ఉద్యోగుల భవిష్యత్ ఆర్థిక భద్రత దెబ్బతింటోందని అన్నారు. ప్రభుత్వం వెంటనే సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం వెంటనే సంఘాలతో చర్చలు జరపాలని కోరారు. రెండో పిఆర్సిని 51 శాతం ఫిట్మెంట్తో తక్షణమే అమలు చేయాలని, ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న 6 విడతల డిఎలను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన ఎన్ఇహెచ్ఎస్ను సమర్థవంతంగా, తక్షణమే అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న సుమారు రూ.12 వేల కోట్ల బిల్లులను ఒకేసారి క్లియర్ చేయాలని లేదా ప్రతి నెల రూ.2,000 కోట్ల చొప్పున విడుదల చేసి ఆరు నెలల్లో ఉద్యోగుల బకాయిలను పూర్తిగా చెల్లించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ను అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లపై తక్షణమే స్పందించి చర్చలకు ఆహ్వానించి సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిజిఓ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, టిఎన్జిఓ జిల్లా కార్యదర్శి ఏ. దశరథ రామారావు, షఫీ అహ్మద్, రాజ్కుమార్, తిరుపతి, అజహర్, శ్రీనివాస్, శ్రీదేవి, ప్రవీణ్, సాంబశివరావు, కిరణ్కుమార్, నక్క తిరుపతి, సురేందర్రెడ్డి, మురళీధర్రెడ్డి, అన్వార్ బైగ్, మందల రవీందర్రెడ్డి, లక్ష్మణబాబు, అశోక్, తిరుపతిరెడ్డి, సేవానాయక్, మధుసూదన్, ప్రవీణ్కుమార్, రమేష్నాయక్, స్వాతి, దిల్షాద్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఊకె శిరీష హాశీతకులను కఠినంగా శిక్షించాలి



**గంగారం సెప్టెంబర్ 01 (జనం సాక్షి)** హైదరాబాదులో నర్సింగ్ ఉద్యోగం చేస్తున్న ఊకె శిరీష హంతకులను కఠినంగా శిక్షించాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ డివిజన్ కమిటీ సభ్యులు ఈక బిక్షం అన్నారు . గంగారం మండల కేంద్రంలో ఈరోజు నిరసన తెలియజేసిన అనంతరం బిక్షం మాట్లాడుతూ నర్సింగ్ ఉద్యోగం చేసుకుంటూ శిరీష కు రాష్ట్ర రాజధాని లోనే రక్షణ లేకపోతే పాలకులు ఉన్నట్టా లేనట్టా అని ప్రశ్నించారు. కనీస స్థాయి రక్షణ చర్యలు చేపట్టని అనేక పని ప్రదేశాలలో మహిళలకు నరకాన్ని చూపిస్తున్నాయని అన్నారు. మాది ప్రజా ప్రభుత్వశీ అని చెబుతూ మూడు సంవత్సరాల నుండి రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఊకె శిరీష సంఘటనతో నెలకొన్న భయంకరమైన పరిస్థితులకు నిలువుటద్దం అన్నారు. మహిళా మంత్రులు, ముఖ్యమైన శాఖలలో మహిళ అధికారులు ఉంటున్న హైదరాబాదులోనే ఈ దుస్థితి ఉండటం సిగ్గుచేటు అన్నారు. మహిళల రక్షణ బాధ్యత కోసం రాష్ట్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టి ఇలాంటి అనాగరిక చర్యలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. భేటీ పడావో బచావో అంటున్న మోడీ ప్రభుత్వం మాటలు తప్ప చేతలలో మహిళా రక్షణకు చేసిన చర్యలేమి లేవని అన్నారు. ఒక ఆదివాసి మహిళ ఎన్నో ఆటంకాలను తట్టుకొని నిలబడి చదువును పూర్తిచేసి రాష్ట్ర రాజధానిలో ఉద్యోగం చేయటానికి అహరోత్రులు పడ్డ కష్టం ఈ పాలకులకు పట్టదా అని ఆయన ప్రశ్నించారు. ఆదివాసి, గిరిజన, దళిత,బడుగు వర్గాల ప్రజలంటే ఈ పాలకులకు చిన్న చూపు ఎందుకు తీవ్రంగా విమర్శించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజల పట్ల అనుసరిస్తున్న విధానాలపై సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మండల నాయకులు జజ్జరి వీరస్వామి పి వైఎల్ జిల్లా నాయకులు మోకాళ్ళ శివకుమార్ బచ్చలి రవికుమార్ సోలం నరేష్ తదితరులు ఈ నిరసనలో పాల్గొన్నారు.

## విద్యార్థినుల భద్రతపై షీ టీం-భరోసా అవగాహన సదస్సు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు గోరికొత్తపల్లి మండలం జగ్గయ్యపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో షీ టీం-భరోసా సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఎస్ఐ స్వప్న కుమారి మాట్లాడుతూ గుడ్ టచ్-బ్యాడ్ టచ్, స్ట్రీట్ హరాస్మెంట్, మహిళలు, బాలికల భద్రత, సోషల్ మీడియా వినియోగం, సైబర్ నేరాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, వీడియో కాల్స్కు స్పందించవద్దని, సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలు, ఫోటోలు, వీడియోలను అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. పాఠశాల పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపించినప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా భద్రతా సమస్య ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 సేవలను వినియోగించుకోవాలని, సైబర్ నేరాలకు గురైతే ఆలస్యం చేయకుండా టోల్ ఫ్రీ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. మహిళలు, విద్యార్థినులపై ఎవరైనా అనుచితంగా లేదా అసభ్యంగా ప్రవర్తించినట్లయితే ధైర్యంగా షీ టీంకు సమాచారం అందించాలని, షీ టీం మొబైల్ నంబర్ 8712658162కు ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. విద్యార్థినులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని గుర్తించి చదువుపై శ్రద్ధ పెట్టి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.

# ప్రజాస్వామ్య స్వరాన్ని అణచివేస్తే సహించబోము

- రాహుల్ గాంధీపై కేసులు ఎత్తివేసి బేషరతుగా క్షమాపణ చెప్పాలి
- వరంగల్ డిసిసి అధ్యక్షుడు అయూబ్



**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 01 (జనం సాక్షి)** ప్రజాస్వామ్య స్వరాన్ని అణచివేసే ప్రయత్నాలను సహించబోమని ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై రాజకీయ కక్షతో అక్రమ కేసులు పెట్టడం సరికాదని వాటిని వెంటనే తొలగించి కాంగ్రెస్ పార్టీకి బిజెపి బేషరుతుగా క్షమాపణలు చెప్పాలని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ అన్నారు. వరంగల్ నగరంలోని వెంకటరమణ జంక్షన్ వద్ద మంగళవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహమ్మద్ అయూబ్ మాట్లాడుతూ... రాహుల్ గాంధీ ప్రజల తరఫున ప్రశ్నిస్తున్నారు. ప్రజల హక్కుల కోసం పోరాడుతున్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తున్న నాయకుడిపై కేసులు నమోదు చేసి ఆయన గొంతును అణచివేయాలని చూడటం సరికాదు. ప్రశ్నించే గొంతును కేసులతో అణచివేయాలని చూస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదు" అని అన్నారు. రాహుల్ గాంధీ గారు ప్రతిపక్ష నేతగా దేశ ప్రజల సమస్యలను పార్లమెంట్‌లో, ప్రజాక్షేత్రంలో బలంగా వినిపిస్తున్నారని అయూబ్ గారు తెలిపారు. రైతులు, యువత, మహిళలు, పేదలు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన నిరంతరం పోరాడుతున్నారని పేర్కొన్నారు.రాజకీయంగా ఎదుర్కోలేక కేసుల పేరుతో రాహుల్ గాంధీ గొంతును నొక్కాలని చూస్తున్నారు. ఇది రాహుల్ గాంధీ గారిపై మాత్రమే జరుగుతున్న దాడి కాదు.. ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడి. ప్రజల తరఫున ప్రశ్నించే ప్రతి ఒక్కరి హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుంది" అని అయూబ్ స్పష్టం చేశారు.ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి ప్రశ్నించే హక్కు ఉందని, ఆ హక్కును ప్రభుత్వాలు గౌరవించాలని అన్నారు. అధికారంలో ఉన్న వారు విమర్శలను స్వీకరించి ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాలి తప్ప, ప్రశ్నించే వారిపై కేసులు పెట్టడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో మేర కార్పొరేషన్ చైర్మన్ సంఘ వెంకటరాజ్యం, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొరివి పరమేష్, మాజీ కార్పొరేటర్ గుండేటి నరేందర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు నల్గొండ రమేష్, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు పోశాల వెంకన్న, వర్ధన్నపేట టౌన్ అధ్యక్షుడు ఈగ దామోదర్,3, 14, 43వ డివిజన్ల అధ్యక్షులు జన్ను అరుణకర్, సయ్యద్ ఇంతియాజ్, మాడుగుల రాజు కుమార్, మాజీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, ఎద్దు సత్యం, ప్రజాప్రతినిధులు, జిల్లా, మండల, యూత్ మహిళా,ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సెల్ నాయకులు, మండల, టౌన్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలి

### తహసీల్దార్ కార్యాలయం ముందు రెవెన్యూ ఉద్యోగుల నిరసన



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 1 ( జనం సాక్షి):** సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని రెవెన్యూ ఉద్యోగులు తహసిల్దార్ కార్యాలయం ముందు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనను వ్యక్తం చేశారు. మంగళవారం ఈ సందర్భంగా నాయబ్ తహసిల్దార్ పవన్ కుమార్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 5 సంవత్సరాలు రాజకీయాల్లో ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ, ఇతర పదవులలో పనిచేస్తే జీవిత కాలం పెన్షన్ వారికి వారే తీర్మానం చేసుకొని తీసుకుంటారన్నారు. కానీ 30-40 సంవత్సరాలు అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు అనుసంధానంగా అందుబాటులో ఉంటూ పనిచేసే ఉద్యోగ, ఉపాధ్యాయులకు మాత్రం సిపిఎస్ విధానాన్ని అమలు చేయడం తగదన్నారు. తక్షణమే సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు గిర్దావర్ మమత, జూనియర్ సహాయకులు అంజద్ ఖాన్, అనిల్, శోభ, సంతోష్, రాజు, గ్రామ పాలన అధికారులు దేవేందర్, మేకల రాజు, రాజేందర్, విజయలక్ష్మి, బిక్షపతి, రికార్డు సహాయకులు శివకోటి, శ్రీనివాస్, మొగిలి, నర్సయ్య, నర్సింహస్వామి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# గంగారంలో స్మార్ట్ రేషన్ కార్డుల పండుగ: మంత్రి సీతక్కకు బ్రహ్మరథం పట్టిన జనం



**గంగారం సెప్టెంబర్ 01 (జనం సాక్షి)** మహబూబాబాద్ జిల్లా గంగారం మండల కేంద్రంలో ప్రజా ప్రభుత్వ ప్రతిష్టాత్మక స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా ముగిసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క విచ్చేసి, మండలంలోని వందలాది మంది నిరుపేద లబ్ధిదారులకు స్వయంగా స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ "గత ప్రభుత్వం పేదల ఆకలి కేకలు పట్టించుకోలేదు. మా ప్రజా ప్రభుత్వం వచ్చాక ప్రతి పేదవాడికి కడుపు నిండా తిండి పెట్టాలనే లక్ష్యంతోనే ఈ స్మార్ట్ రేషన్ కార్డులు తీసుకువచ్చాం. ఈ కార్డుతో బియ్యంతో పాటు అన్ని సరుకులు పారదర్శకంగా అందుతాయి. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తాం. ఇది కేవలం కార్డు కాదు... పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీక" అని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిగా వీరభద్ర పోతయ్య, మాజీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ గిరగాని ప్రవీణ్, మండల నూతన కమిటీ మరియు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీపి,ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సీతక్క అభిమానులు పాల్గొన్నారు.

# యూఎస్ఎఫ్ఐ నూతన మండల కమిటీ ఎన్నిక




**స్టేషన్ ఘన్‌పూర్,సెప్టెంబర్ 01(జనం సాక్షి ) :** డివిజన్ కేంద్రంలో యునైటెడ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (యూఎస్ఎఫ్ఐ) స్టేషన్ ఘనపూర్ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్యన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశం లో జనగామజిల్లాకార్యదర్శి యాకన్న రాథోడ్ స్టేషన్ ఘనపూర్ మండల నూతన కమిటీని ప్రకటించారు.విద్యార్థుల సమస్యలపై నిరంత రం పోరాడుతూ, విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం యూఎస్ఎఫ్ఐని మండల స్థాయిలో మరింత బలోపేతం చేయాలని నూతన కమిటీకి నాయకులు పిలుపునిచ్చారు. యూ ఎస్ఎఫ్ఐ నూతనకమిటీ మండల అధ్యక్షుడి గా అక్కెనపెల్లి చరణ్,మండల కార్యదర్శిగా గండికోట సంజయ్ రామ్, మండల ఉపాధ్య క్షుడిగా భూక్య లోకేష్,మండలసహాయ కార్య దర్శిగా భూక్య బిందు లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి యాకన్న రాథోడ్ మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొం టున్న విద్య, ఉపాధి, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులవంటి సమస్యలపై యూఎస్ ఎఫ్ఐ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుంద ని అన్నారు. విద్యార్థుల హక్కుల కోసం ప్రతి విద్యార్థి ఐక్యంగా ఉద్యమించాలని పిలుపుని చ్చారు.నూతనంగాఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, మండలంలోని ప్రతి విద్యార్థి సమస్యపై స్పందించి, విద్యార్థు ల హక్కుల సాధన కోసం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో శృతి, కల్పన, రాజేష్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# మండల విద్యాధికారిగా కుసుమ రమేష్



**స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 01 (జనంసాక్షి) :** స్టేషన్ ఘన్ పూర్ మండల విద్యాధికారి ( ఎంఈఓ )గా కుసుమ రమేష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. స్టేషన్ ఘన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు లు గా బాధ్యతలు నిర్వహిస్తున్న కుసుమ రమేష్ ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎంఈఓగా విధులు నిర్వహించిన చాగల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు గొర్రె కొమురయ్య ఆగస్టు 31న పదవీ విరమణ చేశాడు. ఈ సందర్భంగా కుసుమ రమేష్ మాట్లాడుతూ విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను విద్యార్థులకు అందిస్తూ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయుల సహకారంతో విద్యాభివృద్ధి లో మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన రమేష్ కు మాజీ ఎంఈఓ కొము రయ్య పలువురు ఉపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది అభినందనలు తెలిపారు. అభినంద నలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి వెంకటే శ్వర్లు, శ్రీనాథ్, ఫకీర్ దాస్, శ్రీకాంత్, రవి, గిరి, సునీత, శ్రీలత, లవన్, వెంకటేశ్వర్లు,ఎంఈఓ గా పదవి బాధ్యతలు స్వీకరించిన కుసుమ రమేష్ ను ట్రస్మా ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్య క్షుడు ఉబ్బని మల్లేశం, కార్యదర్శి బన్నీ జార్జ్, జిల్లా ఉపాధ్యక్షుడు పెసరు సంజీవ్ కుమార్, ఎలబోయిన కొండయ్య, పిట్టల రాజు, టోమీ జోసెఫ్, ఫాదర్ కిరణ్ కుమార్, ఫాదర్ సీజు, ఎంఆర్సి సిబ్బంది గిరి, పవన్ కుమార్, వెంక టేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మరాయిని పహాడ్‌లో పారిశుద్ధ్య పనులు

### దోమల మందు ఫాగింగ్ చేయించిన గ్రామ సర్పంచ్ ధారావత్ రమేష్



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 1 ( జనం సాక్షి):** మండలంలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ధారావత్ రమేష్ పారిశుద్ధ్య పనులను చేయించారు. మంగళవారం గ్రామంలో రోడ్లకు ఇరువైపుల ఉన్న సైడ్ డ్రైనేజీలలో గ్రామపంచాయతీ సిబ్బందితో బ్లీచింగ్ పౌడర్ ను చల్లించారు. అలాగే సోమవారం రాత్రి గ్రామంలోని వీధులలో దోమల మందును ఫాగింగ్ చేయించారు. గ్రామస్తులు ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కాసుల రాంబాబు, కారోబార్ యాకూబ్ పాషా, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ అదనపు కలెక్టర్‌గా ఎల్ కిషోర్ కుమార్

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్




**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 1(జనంసాక్షి):** వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా బాధ్యతలు స్వీకరించిన ఎల్. కిషోర్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించి అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలో రెవెన్యూ పరిపాలనకు సంబంధించిన అంశాలపై పరస్పరం చర్చించారు. జిల్లా పరిపాలనలో సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

# ఎంఈఓ రమేష్‌ను సన్మానించిన టీఎస్ యుటిఎఫ్ నాయకులు



**స్టేషన్ ఘన్‌పూర్,సెప్టెంబర్ 01(జనం సాక్షి ) :**స్టేషన్ ఘనపూర్ నూతన మండల విద్య శాఖాధికారిగా శివునిపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుసుమ రమేష్ మంగళవారం రోజునపదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్బంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా, మండల నాయకులు నూతన మండల విద్య శాఖాధికారి కుసుమ రమేష్ నికలిసి శాలువా తో ఘనంగాసన్మానించడం జరిగింది. నూతన యంఈ ఓ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తూ,మండలాన్ని విద్యా భివృద్ధిలో ముందుండేలా చూస్తానని అన్నా రు. అనంతరం పదవి విరమణ పొందిన మండల విద్య శాఖాధికారి జి కొమురయ్యని సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యు టి ఎఫ్ జిల్లా కోశాధికారి చిక్కుడు శ్రీనివాస్, మండల అధ్యక్షులు కోరుకొప్పుల రాజు, ప్రధాన కార్యదర్శి ముదిడే రాము, ఉపాధ్యక్షు డు రజియా, సలావుద్దీన్, కోశాధికారి యం పూర్ణచందర్, నాయకులు యాతం రమేష్, టి శ్రీనాథ్, జి రవి, జి ఫకీర్ దాస్, బి శ్రీకాంత్, వి లింగమూర్తి,టి రవిందర్, ఖాదర్ పాషా, టి కిరణ్,బి విజయ్ కుమార్, శరత్ బాబు, రాజేందర్, ప్రవీణ్, శ్యామల, అనంత పద్మ, ప్రణీత,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ఏడిఈకి వినతిపత్రం

## ఏడికి సమస్యలు వివరిస్తున్న సర్పంచ్ గ్రామస్తులు



**ఖానాపురం, సెప్టెంబరు 1 (జనంసాక్షి):**మనుబోతుల గడ్డ గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యల ను పరిష్కరించాలని గ్రామస్తులు స్థానిక సర్పంచ్ ఆంబోతుల శ్రీలత అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు విద్యుత్ శాఖ ఏడి కి తమ గ్రామ సమస్యలు పరిష్కరించాలని ఏకరూపెట్టారు. మంగళవారం మనబోతు గడ్డలోని తీగలు వేలాడుతున్నాయని, స్తంభాలు శిథిలావస్థలో ఉన్నాయని, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతోందని సర్పంచ్ ఆబోతు శ్రీలత అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఏడికి విన్నవించారు. విద్యుత్ స్తంభాలకు ఏర్పాటు చేసిన విద్యుత్ లైట్లు గత15 రోజులుగా పనిచేయడం లేదని ఏడి కి వివరించారు. సమస్యలను పరిశీలించిన ఏడి స్పందిస్తూ వీలైనంత తొందరలో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏయి మాజీ సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్ యాదవ్ సొసైటీ డైరెక్టర్ శివరాత్రి వెంకన్న గొడుగు యాకన్న ఎస్కే కమలుద్దీన్ ఎస్కే నాగుల్ మీరా వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు విద్యుత్ సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మేజర్ గ్రామ పంచాయతీ సమస్యలపై జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పణ



**ఏటూరునాగారం సెప్టెంబర్ 01 (జనం సాక్షి).** ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీలో పారిశుధ్య నిర్వహణ మరియు మౌలిక వసతుల కల్పన కోసం అదనపు సిబ్బందిని, చెత్త సేకరణ వాహనాలను మంజూరు చేయాలని కోరుతూ ములుగు జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు ఏటూరునాగారం గ్రామ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత, ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, సర్పంచ్ శ్రీలత మాట్లాడుతూ.. ఏటూరునాగారం వేగంగా విస్తరిస్తుండటంతో 3,600 నివాస గృహాలకు పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాల నిర్వహణలో తీవ్ర సిబ్బంది కొరత ఏర్పడిందని జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లారు. అదనపు మల్టీ పర్పస్ వర్కర్ల (ఎమ్‌పిడబ్ల్యూ) నియామకం: 22 కిలోమీటర్ల పరిధి కలిగిన గ్రామానికి పారిశుధ్య పనుల కోసం ప్రస్తుతం ఉన్న 16 మంది సిబ్బందికి తోడుగా అదనంగా 30 మంది ఎమ్‌పిడబ్ల్యూ సిబ్బందిని నియమించేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. తాగునీరు, వీధి దీపాలు, 66 నీటి ట్యాంకులు, పైప్‌లైన్ లీకేజీల పర్యవేక్షణకు ఇద్దరు, 1,420 వీధి దీపాల కనెక్షన్ల నిర్వహణకు ఇద్దరు సిబ్బంది మాత్రమే పనిచేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న 2 ట్రాక్టర్లు సరిపోకపోవడంతో గ్రామ పంచాయతీకి మరో 2 హైడ్రాలిక్ చెత్త సేకరణ వాహనాలు (టాటా ఏస్) మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పోరిక గోవింద నాయక్, తుమ్మ మల్లారెడ్డి, తాటి కృష్ణ, భూక్యా జంపన్న, మాజీ ఎంపీపీ వినయ్ కుమార్, మల్కా రమేష్, తాడూరి రఘు, దయ్య అశోక్, రమేష్ రెడ్డి, లింగాల రమణారెడ్డి, నరసింహ నాయక్, చేన్న విజయ్, ఎండి ఖాజా పాషా, పాలెం శ్రీనివాస్, చిన్ని కృష్ణ, కోయిల మహేష్, బాడిశే నాగ రమేష్, చిట్టి మల్ల సమ్మయ్య, భూక్యా అమర్ సింగ్, ముడతన పెల్లి మోహన్, ముంజల బిక్షపతి, పోరిక విజయ్, బైక్ అని ఓదేలు, కోళ్ల వెంకన్న, కర్ర రవీందర్, వేణుగోపాల్, కుమ్మరి చంద్ర బాబు, జాడి బోజరావు, మరియు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, జిల్లా నాయకులు, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య పాలనపై ప్రజలకు వివరించాలి

## ఇచ్చిన హామీలు నెరవేర్చదాక ప్రజల పక్షాన శాంతియుత నిరసనలు చేపడతాం




**హనుమకొండ ప్రతినిధి సెప్టెంబర్ 1 (జనం సాక్షి) :**హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది మీడియా సమావేశంలో ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ , మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ , మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో 420 హామీలు, 6 గ్యారంటీలు ఇచ్చి అదికారంలోకి వచ్చిన 100 రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పి 1000 రోజులు ఐనా ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చే దాకాప్రజల పక్షాన శాంతి యుత నిరసనలు ధర్నాలు చేస్తాం అని అన్నారు.. రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ పిలుపు మేరకు సెప్టెంబర్ 2 నుండి 9 వ తేదీ వరకు 420 హామీలను అమలు గురించి నిరసన కార్యక్రమం. చేపట్టడం జరుగుతుందని తెలిపారుమాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మీరు ఇచ్చిన బాకీ కార్డులతో పరకాల నియోజకవర్గంలో నిరసన కార్యక్రమాలు చేపడతాం..కేసీఆర్ ను 7వ తేదీ వరకు రాజీనామా చేయాలి అంటున్నావ్.. మీరు ప్రతిపక్షంలో ఉన్నారా మేము అధికారంలో ఉన్నామా.. అని మండిపడ్డారు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులను చూస్తే ఎందుకు బయపడుతున్నారు.. అని ఎద్దేవా చేశారుమాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ పాలనను పక్కనపెట్టి పంచాయతీలు చేస్తున్నారు. అని అన్నారు ఈ మీడియా సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు యువత నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవాలపై పోలీసుల సన్నాహక సమావేశం



**పరకాల,సెప్టెంబర్01,(జనం సాక్షి):** పరకాల పోలీసుల ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగ సందర్భంగా శాంతియుత వాతావరణంలో పండుగను నిర్వహించేందుకు సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి పరకాల పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ మతాలకు చెందిన పెద్దలు, ప్రజాప్రతినిధులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంకిత్ కుమార్ సంక్వార్, ఐజ్రూ, ఈస్ట్ జోన్, వరంగల్ పాల్గొని, వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే, వినాయక చవితి పండుగను ప్రతి ఒక్కరూ మత సామరస్యాన్ని కాపాడుతూ, ప్రశాంతమైన మరియు సురక్షిత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. అదేవిధంగా, గణేష్ విగ్రహాల ప్రతిష్ఠాపన, ఊరేగింపులు మరియు నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా పోలీసుల సూచనలు మరియు నిబంధనలను పాటిస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సహకరించాలని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ సమావేశంలో పరకాల ౼ాజ్రూ సతీష్ బాబు, పరకాల ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్, ౼ా× పవన్, వివిధ మతాలకు చెందిన పెద్దలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలి

- వరంగల్ డిఆర్డిఓ నాగ పద్మజ
- కూలీలకు పనులు కల్పించడం పట్ల నిర్లక్ష్యంపై ఆగ్రహం





**చెన్నారావుపేట, సెప్టెంబర్ 1 ( జనం సాక్షి):** గ్రామాల్లో ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని వరంగల్ డిఆర్డిఓ నాగ పద్మజ అన్నారు. మంగళవారం ఆమె లింగాపురం గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. చెన్నారావుపేట గ్రామపంచాయతీ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా లేబర్ రిపోర్టును పరిశీలించి అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 30 గ్రామాలలో ప్రతిరోజు ఒక్కొక్క గ్రామంలో 69 మంది కూలీలతో ఉపాధి హామీ పనులను చేయించాల్సి ఉందన్నారు. 30 గ్రామాలను కలుపుకొని మొత్తం 2వేల 70 మంది కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాల్సి ఉండగా 30 గ్రామాలలో 161 మంది కూలీలతో మాత్రమే ఉపాధి హామీ పనులను చేయిస్తున్నారన్నారు. కూలీలతో ఉపాధి హామీ పనులను కల్పించడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ఎంపీడీవో, ఉపాధిహామీ అధికారులు, సిబ్బంది పై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గ్రామాలలో తిరిగి కూలీల సంఖ్యను పెంచి ఉపాధి హామీ పనులను కల్పించాలని కోరారు. విధుల పట్ల ఎవరు నిర్లక్ష్యం చేయవద్దని నిర్లక్ష్యం చేస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట సాయి శివానంద్, ఏపీఓ అరుణ, ఈసీ కిషోర్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్లు ప్రసాద్, మనోహర్, శ్రీకాంత్, కంప్యూటర్ ఆపరేటర్లు శ్రీదేవి, కళ్యాణి, చెన్నారావుపేట ఉపసర్పంచ్ దొంతి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సుప్రజ, లింగాపురం, చెన్నారావుపేట ఫీల్డ్ అసిస్టెంట్లు రమేష్, కవిత, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసుల రిజర్వేషన్‌లను దోచుకుంటున్న లంబాడీలను ఎస్టి జాబితా నుండి తొలగించాలి

- ఆదివాసీ మార్చ్ కి వేలాదిగా కదిలిరండి.
- కొమురంభీం స్తూపం వద్ద కరపత్రాల ఆవిష్కరణ.
- తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసం సుధాకర్ పిలుపు.



**గూడూరు,సెప్టెంబర్01(జనంసాక్షి):** 1976 నుండి 2026 వరకు 50 ఏళ్లుగా ఆదివాసీల రిజర్వేషన్ లను దోచుకుంటున్న లంబాడి లను ఎస్టీ జాబితా నుండి తొలగించటం కోసం ప్రత్యేక కమిషన్ ను నియమించాలని తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసం సుధాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం గూడూరు మండల కేంద్రంలో కొమురంభీమ్ స్తూపం వద్ద ఆదివాసీ పోరాట సమితి ఆధ్వర్యంలో ఆదివాసీ మార్చ్ సంబంధించిన వాల్ పోస్టర్లను అయన ఆవిష్కరించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈసం సుధాకర్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసులు ఎన్ని ర్యాలీలు చేసిన, బహిరంగ సభలు నిర్వహించి ఆదివాసీల సమస్యలు విన్నవించినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం దున్న పోతుంమీద వర్షం పడ్డ చందంగా వ్యవహారిస్తుందని అయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిదంగా పోరాటాలను ఉధృతం చేసేందుకే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలకు పిలుపునిచ్చామని తెలిపారు. అదేవిదంగా ఆదివాసీ పోరాట సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఐటిడిఏ కేంద్రాలలో భారీ ఎత్తున సెప్టెంబర్ 7న ఏటూరునాగారంలో,16న ఉట్నూరులో, 21న భద్రాచలంలో, 28న మన్ననూరులో ఐటిడిఏ కేంద్రాలలో ఆదివాసీ మార్చ్ నిర్వహణను చేయనున్నామని అయన తెలిపారు. అదేవిదంగా "5"వ షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాల లో 29 శాఖల జీవోలను ట్రైబల్ అడ్వసరి కమిటీ (టిఏసీ)తీర్మానం ద్వారా ప్రత్యేక చట్టం చేయాలని,ఐటీడీఏ ద్వారనే ఉద్యోగ బర్తీ ప్రక్రియ ప్రమోషన్‌లు బదిలీలు చేయాలనీ కానిస్టేబుల్ ఉద్యోగాలలో 75 పర్సంట్ వాట ఏజెన్సీ డిఎస్సీ ఏర్పాటు,పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని,గిరి వికాస్ బోర్లు దింపాలనీ,గోదావరి నదిపై కట్టిన ప్రాజెక్ట్ లలో తుపాకులగూడెం దేవాదుల కాళేశ్వరం నుండి ఆదివాసీ ప్రాంత రైతులకు సాగు నీరును అందించాలని,బిటి పిఎస్,కెటిపిఎస్,బిపిఎల్ దేవపూర్ సిమెంట్ ప్యాక్టరీలో సింగరేణిలలో అధివాసిల వాట మరియు ఉద్యోగాల వాట,తదితర డిమాండ్‌లతో ఈ మార్చ్ ల నిర్వహణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగాల కిరణ్ కుమార్,అర్రేం వీరస్వామి కొట్టం వజ్జయ్య,కోటెం సునీల్,కల్తీ ఎల్లయ్య,కొట్టం శ్రీను,చాపల శ్రీపత్,సోలం సందీప్,దారం ఉదయ్,కృష్ణ,దారం మహేందర్,కొట్టం సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## 6 డిఏలను పెండింగ్ బిల్లులు వెంటనే అమలు చేయాలి

### డిటిఎఫ్ రాష్ట్ర నాయకులు జాను నాయక్



**నెక్కొండ సెప్టెంబర్ 1 (జనం సాక్షి):** నెక్కొండ మండల కేంద్రంలోని టిజిఈజేఏసి పిలుపు మేరకు ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన మంగళవారం రోజున 01.09.2026 పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని రాష్ట్ర టిజిఈజేఏసి పిలుపుమేరకు నెక్కొండ తాసిల్దార్ కార్యాలయం ముందు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పజెఏసి నాయకులు డిటి ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు బి జాన్ నాయక్, మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లు అయినా రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయుల న్యాయపరంగా , రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన 2వ పిఆర్సిని జాప్యం లేకుండా ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న 6 డిఏలను వెంటనే ఇప్పించాలని, 10,000 కోట్ల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, ఈ హెచ్ ఎస్ విధివిధానాలను ప్రకటించి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 10న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాక శ్రీనివాస్, డి కుమారస్వామి, బాలాజీ, సురేష్,రవి, శ్రీధర్ గౌడ్,ఎంపీ ఓ దయాకర్, సదానందం, జోగయ్య, చైతన్య, జోష్ణ, రాజ్ కుమార్, దయాకర్, రాజేష్, కృష్ణ, శ్రావణ్, కొమ్మాలు తదితర ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గంగు కృష్ణమూర్తిని పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి, సెప్టెంబర్ 01 (జనంసాక్షి)** పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు. టీపీసీసీ మాజీ కార్యదర్శి గంగు కృష్ణమూర్తి గత కొన్ని రోజులుగా అనారోగ్య కారణాలతో హాస్పిటల్ లో చికిత్స పొంది. పాలకుర్తి మండల కేంద్రంలో తన నివాసం లో విశ్రాంతి తీసుకుంటుండగా, మంగళవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శిం చారు. ఈ సంద ర్భంగా కృష్ణమూర్తి ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకుని, వైద్యులు సూచించిన చికిత్సను క్రమం తప్పకుండా కొనసాగించాలని సూచించారు. ఆయన త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. పార్టీ బలోపేతానికి కృష్ణమూర్తి చేసిన సేవలను ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అనూహ్యంగా పెరిగిన అడ్మీషన్లు: డీఐఈఓ

### ప్రభుత్వ కళాశాల నెక్కొండలో షూ,బ్యాగుల పంపిణీ




**నెక్కొండ సెప్టెంబర్ 1 (జనం సాక్షి):** నెక్కొండ మెడల కేంద్రంలోని జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అడ్మీషన్లు పెరిగినవని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ అన్నారు. మంగళవారం రోజు నెక్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో షూ,బ్యాగుల పంపిణీలో పాల్గొని విద్యార్థులకు, అధ్యాపకులకు దిశానిర్దేశం సూచించారు, ఇంటర్మీడియేట్ విద్యార్థులకు ఇటీవల పంపిణీ ఐన షూ, బ్యాగులతో విద్యార్థులకు అనూహ్యామైన సౌలభ్యాలు అందుబాటులోకి వస్తున్నాయని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలలున్నాయని అందులో గత సం.1192 ఉండగా ఈ రోజు నాటికి 1210 దాటినవని అన్నారు. నెక్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత సం.తో పోలిస్తే రెట్టింపు అడ్మీషన్లు కావడం శుభపరిణామం అని అన్నారు. జిల్లాలోని మొత్తం 2704 విద్యార్థుల్లో 1562 మంది బాలురు, 1142 మంది బాలికలు ఉన్నారని వారందరికీ త్వరలో యూనిఫాం కూడా అందుబాటులోకి రానున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కరుణశ్రీ, గ్రామ విద్యాభిలాషులు పవన్ గ్రంథపాలకుడు అశోక్, అధ్యాపకులు, నాన్-టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 12న ఏపూరి సోమన్న 'సిల్వర్ జూబ్లీ పాటల పోరాట సదస్సు




**హనుమకొండ ప్రతినిధి సెప్టెంబర్ 1 (జనం సాక్షి)** :ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న ప్రస్థానం 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 12వ తేదీన హన్మకొండలోని కాకతీయవిశ్వవిద్యాలయంలో "సిల్వర్ జూబ్లీ పాటల పోరాటం" పేరిట ప్రత్యేక సదస్సు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ వ్యాప్తంగా ఉన్న కవులు, కళాకారులు, మేధావులు, విద్యార్థి లోకం పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఏపూరి సోమన్న పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నా పేరే ఏపూరి పోరాటమే నా దారి" అని స్పష్టం చేశారు. తెలంగాణ సమాజంలో కవులకు, కళాకారులకు ఎక్కడ అన్యాయం జరిగినా ప్రశ్నించడానికి, వారి పక్షాన నిలబడి ఎదిరించడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ప్రకటించారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో యువత పెడదోవ పడుతూ మాదక ద్రవ్యాలు (డ్రగ్స్) బారిన పడుతుండటంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. యువతను జాగృతం చేసి సరైన మార్గంలో నడిపించేందుకు అక్టోబర్ నెల నుంచి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు, చైతన్య కార్యక్రమాలు చేపడతానని సోమన్న వెల్లడించారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని నిరసన



**పాలకుర్తి, సెప్టెంబరు 01 (జనంసాక్షి)** కాంట్రీబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట టీజీఈ జాక్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్ఏవో పాలకుర్తి యూనిట్ అధ్యక్షుడు బక్క మహేశ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందు పరిచి ఇప్పుడు జాప్యం చేస్తోందని అన్నారు. వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఆంధోళనలు ఉదృతం చేస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో రోండ్ల శ్రీనివాస్ రెడ్డి. నర్సింహ నాయక్, వెంకటేశ్వర్లు, రాజయ్య, వరుణ్, అనురాధ, అశోక్, ఆంజనేయులు సువార్తా, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి ఉత్సవాలకు విగ్రహాలు సిద్ధం

### మండలానికి చేరుకున్న వివిధ ఆకృతుల గణనాథుల విగ్రహాలు



**మంగపేట,సెప్టెంబర్ 01(జనంసాక్షి)** ఈ నెలలో అత్యంత వైభవంగా నిర్వహించనున్న గణపతి నవరాత్రి ఉత్సవాలకు వివిధ ఆకృతలో గల గణనాధుల విగ్రహాలు మండలానికి చేరుకున్నాయి. మండల కేంద్రంలోని కోమటిపల్లి క్రాస్‌రోడ్ వద్ద విగ్రహాల నిర్వాహకులు వివిధ పరిమాణాలు, ఆకృతుల్లో ఉన్న గణపతి విగ్రహాలను భక్తులకు కొనుగోళ్ల కోసం సిద్ధంగా ఉంచారు. చిన్న విగ్రహాల నుంచి పెద్ద విగ్రహాల వరకు ఆకర్షణీయమైన రూపాల్లో గణనాథుల విగ్రహాలు అందుబాటులో ఉండటంతో ప్రజలు ఆసక్తిగా వాటిని పరిశీలిస్తున్నారు.

## నూతన డిఇఓగా బాధ్యతలు స్వీకరించిన ఎల్. లలిత



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా ఎల్. లలిత బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం మంగళవారం ఐడిఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా జిల్లాలో విద్యాశాఖ పరిస్థితులు, విద్యాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ తో చర్చించినట్లు సమాచారం. కలెక్టర్ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా ర్యాలీలు సభలు నిర్వహించొద్దు

### నిర్మల్ జిల్లాలో సెక్షన్--30 అమలు



**నిర్మల్ బ్యూరో సెప్టెంబర్ 01,( జనంసాక్షి )** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు పోలీస్ యాక్ట్ సెక్షన్--30 అమలులో ఉంటుందని ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలిపారు. పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, ఊరేగింపులు, ధర్నాలు, నిరసనలు, బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించరాదని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం, వదంతులు, మత విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, వీడియోలు, సందేశాలు ప్రచారం చేసినా చర్యలు తప్పవన్నారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని ఎస్పీ కోరారు.

## ప్రధాన రహదారులు, డివైడర్ల పరిశుభ్రతపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### లక్ష్మీపురం సిబిజి ప్లాంట్ స్థల పరిశీలన



**వరంగల్ ఎంజీఎం, సెప్టెంబర్ 1(జనంసాక్షి):** నగరంలోని ప్రధాన రహదారులు, డివైడర్లు, ప్రధాన కూడళ్లలో పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కమిషనర్ నగరంలోని పలు ప్రధాన రహదారులు, డివైడర్లు, కూడళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నగరంలోని ప్రధాన రహదారులు, డివైడర్లు, ప్రధాన కూడళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంపై కమిషనర్ టి. వెంకన్న తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రహదారుల డివైడర్లపై చెత్త, మట్టి, ఎండిన ఆకులు, చెట్ల కొమ్మలు పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరిచేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డివైడర్లు, ప్రధాన రహదారులు నిత్యం పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా కనిపించేలా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా, విధుల్లో అలసత్వం ప్రదర్శించినా సంబంధిత సిబ్బందిపై బాధ్యత నిర్ధారించి కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ సానిటరీ ఇన్‌స్పెక్టర్లను హెచ్చరించారు. తమ పరిధిలోని ప్రాంతాల్లో ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో పర్యటించి పారిశుద్ధ్య పరిస్థితులను స్వయంగా పరిశీలించాలని స్పష్టం చేశారు. అనంతరం లక్ష్మీపురం మార్కెట్‌లో మంజూరైన 5 టిపిడి సామర్థ్యం గల కంప్రెస్డ్ బయో మిథనైజేషన్ సిబిజి ప్లాంట్ ప్రాంతాన్ని పరిశీలించారు. సిబిజి ప్లాంట్‌కు సంబంధించిన వర్క్ టెండర్ ప్రక్రియ పూర్తయినప్పటికీ పనులు ఇంకా ప్రారంభం కాకపోవడంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రజలకు, నగర పారిశుద్ధ్య నిర్వహణకు ఎంతో ఉపయోగకరమైన ఈ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టడంతో పాటు, వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాల్సిన అవసరం ఉందని కమిషనర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మహేందర్, ఎం హెచ్ ఓ రాజేష్, డీఈలు, ఏఈలు, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట బ్రాంచ్ ఆధ్వర్యంలో ఎల్ఐసి 70వ ఆవిర్భావ వేడుకలు



**నర్సంపేట సెప్టెంబర్ 1 (జనం సాక్షి)** భారత తీయ జీవిత బీమా ఏజెంట్ల సమైక్య 1964 నర్సంపేట బ్రాంచ్ ఆధ్వర్యంలో ఎల్ఐసి 70వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం నర్సంపేట బ్రాంచ్ కార్యాలయంలో బ్రాంచ్ మేనేజర్ . గోపి కిషోర్ .ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ గోపి కిషోర్. ఎల్ఐసి లో వస్తున్న నూతన మార్పులు, సంస్థలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. అలాగే పాలసీదారులు, ఏజెంట్ మిత్రులు, శ్రేయోభిలాషులు, అధికారులు మరియు సిబ్బందికి ఎల్ఐసి 70వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎల్ఐసి లో సీనియర్ ఎంప్లాయిగా సేవలందిస్తున్న శ్యామ్ సింగ్ అలాగే సీనియర్ ఏజెంట్ మిత్రుడు జి. బిక్షపతి . ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లియాఫీ 1964 వరంగల్ డివిజన్ అధ్యక్షులు పులి సుధాకర్ మాట్లాడుతూ. 1956 సెప్టెంబర్ 1న □5 కోట్ల మూలధనంతో ప్రారంభమైన ఎల్ఐసి, నేడు సుమారు □58.66 లక్షల కోట్ల ఆస్తులతో దేశంలోనే అగ్రగామి బీమా సంస్థగా కొనసాగుతోందని తెలిపారు. అలాగే సుమారు 30 కోట్లకు పైగా పాలసీదారులకు, 14.50 లక్షల మంది ఏజెంట్ల ద్వారా దేశవ్యాప్తంగా బీమా సేవలు అందిస్తూ, పాలసీదారులకు బోనస్‌లు అందిస్తున్న ఎల్ఐసి మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాలసీదారులకు, ఏజెంట్ మిత్రులకు, అధికారులు మరియు ఉద్యోగులకు ఎల్ఐసి 70వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు మరియు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ మెంబర్స్, అధికారులు, పాలసీదారులు మరియు ఏజెంట్ మిత్రులు పాల్గొన్నారు. అలాగే బ్రాంచ్ అధ్యక్షులు రాక రాజలింగం . అధ్యక్షులు శ్రీ మోహన్ రెడ్డి , ట్రెజరర్ కే. బాలు , కమలాకర్ , రమేష్ , సదానంద చారి , రాజు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

## భూపాలపల్లి ఏరియాలో ఉత్సాహంగా కబడ్డీ పోటీలు ప్రారంభం




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** సింగరేణి భూపాలపల్లి ఏరియాలో 2026-27 సంవత్సరానికి సంబంధించి వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శాఖాపరమైన క్రీడా పోటీల్లో భాగంగా మంగళవారం కబడ్డీ పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదటగా స్టేడియంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి జిఎం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని కబడ్డీ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఉద్యోగుల ఆరోగ్యం, ఉత్సాహం, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ముఖ్యంగా మహిళా ఉద్యోగులు కూడా క్రీడా పోటీల్లో చురుగ్గా పాల్గొని తమ ప్రతిభను చాటాలని పిలుపునిచ్చారు. మహిళా ఉద్యోగుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి పోటీలు మంచి వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తితో, క్రమశిక్షణతో పోటీల్లో పాల్గొనాలని జిఎం క్రీడాకారులకు సూచించారు. క్రీడల ద్వారా ఉద్యోగుల్లో ఐక్యత, స్నేహభావం, జట్టు స్ఫూర్తి మరింత పెంపొందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఏజిఎం సివిల్ రవికుమార్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, గుర్తింపు సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, ఐఎన్టియుసి బ్రాంచ్ నాయకులు హుస్సేన్, వైస్ ప్రెసిడెంట్ బేతెల్లి మధుకర్ రెడ్డి, సిఎంఓఏఐ ప్రెసిడెంట్ నజీర్, క్రీడల గౌరవ కార్యదర్శి సాయికృష్ణ, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్, కో ఆర్డినేటర్ నాగేశ్వర్ రావు, ఇతర క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఆత్మ పథకం ద్వారా రైతులకు శిక్షణ కార్యక్రమం



**కాళేశ్వరం , సెప్టెంబర్ 01 , ( జనం సాక్షి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం రైతు వేదిక యందు మంగళవారం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలవుతున్న వ్యవసాయ విస్తరణ సబ్ మిషన్ కింద రాష్ట్ర వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలకు మద్దతుగా ఆత్మ పథకంలో భాగంగా పూర్వ జ్ఞాన గుర్తింపు మరియు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. పూర్వ జ్ఞాన గుర్తింపు అనేది రైతులు తమ అనుభవం ద్వారా సంపాదించిన సంప్రదాయ మరియు ఆచరణాత్మక నైపుణ్యాలను అధికారికంగా గుర్తించి, వాటిని మరింత మెరుగుపరిచే ఒక ప్రత్యేక శిక్షణా విధానం. ఇందులో నేల తయారీ, విత్తన శుద్ధి, విత్తడం, ఎరువుల యాజమాన్యం, పురుగుల నివారణ, యంత్రాల వినియోగం, నీటిపారుదల, కోతలు మరియు మార్కెటింగ్ వంటి ప్రతి వ్యవసాయ పనికి నైపుణ్యం మరియు సాంకేతిక పరిజ్ఞానం చాలా అవసరం, రైతులు తమ సాంప్రదాయ పరిజ్ఞానంతో వీటిని నిర్వహిస్తున్నప్పటికీ, ఆధునిక సాంకేతికతలతో వారి నైపుణ్యాలను మెరుగుపరచడానికి 'పూర్వ జ్ఞాన గుర్తింపు' తోడ్పడుతుంది. రైతులకు అవసరమైన జ్ఞానాన్ని, సాంకేతికతను, నైపుణ్యాలను మరియు మార్కెట్ సమాచారాన్ని అందించి, సాగు ద్వారా పొందే నికర ఆదాయాన్ని సుస్థిరంగా పెంచడంపై అవగాహన కల్పిస్తూ రసాయనాలు లేని (ప్రకృతి సేద్యం) సహజసిద్ధమైన సాగు పద్ధతులను ప్రోత్సహించడం, వాతావరణ మార్పులను తట్టుకునే పంటలు మరియు సాంకేతికతలను పాటించడం, సాంప్రదాయ పంటల స్థానంలో లాభదాయకమైన మరియు ప్రత్యామ్నాయ పంటలను వేయడం, సకాలంలో చీడపీడల వ్యాప్తిని పసిగట్టి యాజమాన్య పద్ధతులు చేపట్టడం, నేల స్వభావం ఆధారంగా సమతుల్య ఎరువుల వినియోగాన్ని పెంపొందించడం, సాగులో డిజిటల్ సాంకేతికతలు మరియు యాప్‌ల వినియోగాన్ని ప్రోత్సహించడం, సాంప్రదాయ పద్ధతులతో పాటు ఆధునిక వ్యవసాయ సాంకేతికతలు, సరికొత్త సాగు పద్ధతులు మరియు మార్కెట్ ఆధారిత అంశాలపై రైతులకు స్వల్పకాలిక శిక్షణ ఇచ్చి వారి నైపుణ్యాలను ఆధునీకరించడం జరిగింది.అలాగే మండల కేంద్రంలో క్షేత్ర సందర్శన నిర్వహించి ప్రస్తుతం ప్రత్తిలో ఆకుమచ్చ మరియు రసం పీల్చే పురుగుల బెడదకు మరియు వరి పంటలో ఆశించే చీడపిడలకు నివారణ చర్యలను తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బాపు రావు, వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీపాల్,మండల వ్యవసాయ అధికారిణి శ్రీజ, ఉద్యానవన అధికారిణి మణి, స్థానిక సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, కన్నెపల్లి సర్పంచ్ సంజీవ్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ వ్యవసాయ విస్తరణ అధికారి రామ్ బాబు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# మంచి మనసున్న మారాజు మా ఎమ్మెల్యే

- నీతి నిజాయితీకి మారుపేరు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి
- రేవూరి జన్మదినం సందర్భంగా మల్లికాంబ మనోవికాస కేంద్రంలో మహా అన్నదానం
- పరకాల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్

**ఆత్మకూరు, సెప్టెంబర్ 1 (జనం సాక్షి):** అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పరకాల నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చి ఆదర్శంగా అభివృద్ధి చేస్తున్న మంచి మనసున్న మహారాజు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ కొనియాడారు. మంగళవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆత్మకూర్ మండలం నాగయ్యపల్లి గ్రామానికి చెందిన పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో హన్మకొండ లోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో పిల్లలతో కలిసి భారీ కేక్ ను కట్ చేసి అందరికీ పంపిణి చేసిన అనంతరం రకరకాల స్వీట్లు తో పాటు అన్నదానం నిర్వహించారు. అనంతరం మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ ఆయాయంలో పరకాల నియోజకవర్గాన్ని దోచుక తిన్నారు. దౌర్జన్యాలు దాడులతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న సమయంలో నేను మీకు అండగా ఉంటానని వచ్చిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి అంకితభావంతో నీతి నిజాయితీగా అభివృద్ధి చేస్తున్న మంచి మనసున్న ఎమ్మెల్యేను మరో పది సంవత్సరాల పాటు ఎమ్మెల్యేగా



కొనసాగాలని మాదాసి శ్రీధర్ ఆశాభావం వ్యక్తం చేశారు. పరకాల నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే రేవూరి వెంట అనునిత్యం ఉంటూ రేవూరి నాయకత్వాన్ని బలపరుస్తామని అన్నారు. యొక్క కార్యక్రమంలో ఆత్మకూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తనుగుల సందీప్,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుండెబోయిన శ్యామ్, మండల కార్యదర్శి మార్త కేదారి,గ్రామ అధ్యక్షులు కాసిం, యూత్ కాంగ్రెస్ నాయకులు కడబోయిన రాజ్ కుమార్, మహమ్మద్ కరీం, షరీఫ్, మాదాసి రాజు, మడిపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తుల నుంచి కాపాడుకుందాం



**నల్లబెల్లి, సెప్టెంబర్ 01 (జనంసాక్షి):** కార్పొరేట్ శక్తుల నుంచి దేశ వ్యవసాయ రంగాన్ని, రైతాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అఖిల భారత రైతు కూలీ సంఘం నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు గడ్డి కృష్ణ అన్నారు. మంగళవారం నల్లబెల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో ఏఐకేఎంఎస్ ముఖ్య కార్యకర్తల గ్రామ జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రైతులు పోరాడారని, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంతో పాటు స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. చిన్న, సన్నకారు రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రైతాంగ సమస్యలపై చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందించేందుకు సెప్టెంబరు 8, 9 తేదీల్లో మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాసభలకు రైతు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లబోయిన ఐలన్న, రాజబోయిన సాంబన్న, సలుపాల రమేష్, పనికిరా రవి, నరేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ

## నివాళులర్పించిన చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ భూక్య గోపాల్ నాయక్



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 1 ( జనం సాక్షి):** మృతురాలి కుటుంబాన్ని చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ భూక్య గోపాల్ నాయక్ పరామర్శించారు.మండలంలోని అక్కల్ చెడ (కట్టయ్యపల్లి )కి చెందిన వృద్దురాలు జిడ్డి ఎల్లమ్మ(90) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ మంగళవారం మరణించింది. ఆమె మృతదేహంపై పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్, ఉప సర్పంచ్ కక్కెర్ల రజిత శ్రీను, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, మాజీ ఉప సర్పంచ్ బానోత్ వీరన్న నాయక్, బాదావత్ పెద్ద వీరు, వీరు, ముత్యం భద్రయ్య, గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉయిక శిరీషకు కోటి రూపాయలు ఎక్స్ గ్రేసియా ప్రకటించాలి

## బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు



**నూగూర్ వెంకటాపురం సెప్టెంబర్ 01(జనం సాక్షి ):-** ఉన్నత విద్యను అభ్యసించి తమ కుటుంబాన్ని ఆదుకుంటుందని కలలు కన్న కన్నవారి ఆశలను ఓ కామాంధుడి కారణంగా ఆవిరై పోయాయంటూ, ఉయిక శిరీష మరణానికి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని ఆ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని వెంకటాపురం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం వెంకటాపురం వేదికగా విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన ఈ విధంగా ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర రాజధానిలో మహిళలకు రక్షణ లేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెద్దేవ చేశారు. చేతకాని కాంగ్రెస్ పాలన కారణంగానే ఆదివాసీ బిడ్డ ఉయిక శిరీష లోకాన్ని విడిచి వెళ్లిందని కన్నీటి పర్యాంతం అయ్యారు. ఇలాంటి దౌర్భాగ్య పాలనలో ప్రజలకు కష్టాలు తప్పడం లేదని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న ఆదివాసి ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ ఎమ్మెల్యేల రాజీనామానే ఉయిక శిరీషకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే అని అన్నారు. శిరీష కుటుంబానికి వెంకటాపురం బిఆర్ఎస్ పార్టీ తరుపున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# అర్హులు చేయూత పెన్షన్లకు దరఖాస్తు చేసుకోండి

- ఈనెల 15 వరకు గడువు పొడగింపు.
- కెరమెరి ఎంపీడీవో అంజత్ పాషా



**కెరమెరి, సెప్టెంబర్ 1 (జనంసాక్షి)** కొత్త చేయూత పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునే అర్హులకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని కెరమెరి ఎంపీడీవో అంజాత్ పాషా తెలిపారు. దరఖాస్తుల గడువును ఈ నెల 15 వరకు పొడిగించినట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం గడువు పొడిగించిన విషయాన్ని ప్రతి అర్హుడు గమనించి, అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**సారంగాపూర్,సెప్టెంబర్1(జనం సాక్షి)** సారంగాపూర్ మండలం తాండ్ర గ్రామంలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు అనంతరం సర్పంచ్ వెన్నెల నరసయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన స్మార్ట్ రేషన్ కార్డులను గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిపిఓ రాజు, పంచాయతీ కార్యదర్శి రఘు కిరణ్, కారోబారీ, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ వెల్ శుభ్రత

**బోథ్, సెప్టెంబర్01(జనంసాక్షి)** మండలంలోని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఓపెన్ వెల్‌ను శుభ్రం చేసి క్లోరినేషన్ కార్యక్రమం చేపట్టారు. మంగళవారం మందాబోగూడ సర్పంచ్ జాదవ్ బాబూలాల్, పంచాయతీ కార్యదర్శి షకీల్ అహ్మద్ ఆధ్వర్యంలో బావిని శుభ్రం చేసి క్లోరినేషన్ చేశారు. గ్రామ ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందించడంతో పాటు నీటి ద్వారా వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు కూడా సహకరించాలని కోరారు.

## కుటుంబాన్ని పరామర్శించిన తుల శ్రీనివాస్

**బోథ్, సెప్టెంబర్01(జనంసాక్షి)** సోనాల: కేశవ్‌గూడ గ్రామ సర్పంచ్ కిషన్ గారి తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ మంగళవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సోనాల సర్పంచ్ బిందుజ సుధీర్ రెడ్డి, వచ్చేరా సర్పంచ్, బాబేర సర్పంచ్, మాజీ సర్పంచ్ శ్రీధర్, నాయకులు రమేష్ బత్తుల, ప్రశాంత్, మృనల్ గౌడ్, పంచాక్షరి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

### ముధోల్‌లో విబిజి - ఆర్ఎం జి

## ఫాం పాండ్లను పరిశీలించిన డిఆర్‌డిఓ



**ముధోల్, సెప్టెంబర్ 1(జనం సాక్షి)** ముధోల్ మండలంలోని ముధోల్ గ్రామపంచాయతీ పరిధిలో విబిజి – ఆర్ ఎంజి (వికసిత్ భారత్ – గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆజీవికా మిషన్) పథకం ద్వారా చేపడుతున్న ఫారం పాండ్ల (వ్యవసాయ కుంటలు) పనులను డిఆర్ డిఓ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పథకం కింద రైతుల పొలాల్లో తవ్వుతున్న ఫాం పాండ్ల నాణ్యత, పరిమాణం, వాటి వల్ల రైతులకు కలిగే ప్రయోజనాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు నిర్దేశించిన ప్రమాణాల మేరకు పకడ్బందీగా చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఫాం పాండ్ల నిర్మాణంతో భూగర్భ జలాలు పెరగడంతో పాటు రైతులకు వ్యవసాయంలో నీటి కొరత తీరుతుందని, ఇది రైతులకు ఎంతో మేలు చేస్తుందని డి ఆర్ డి ఓ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ముధోల్ ఎంపీడీఓ, ఏపీవో, ఏపీఎం (టెక్నికల్), ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## కవ్వాల అడవుల్లో టేకు చెట్ల నరికివేత
## రాష్ట్ర అటవీ శాఖ విజిలెన్స్ బృందం విచారణ



**జన్నారం, సెప్టెంబర్ 01 (జనంసాక్షి):** కవ్వాల అడవుల్లో కలప స్మగ్లర్లు రెచ్చిపోయారు. రంపంతో టేకు చెట్లను కోసి, దుంగలుగా మార్చి ఇతర ప్రాంతాలకు అక్రమంగా తరలించారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర అటవీ శాఖ విజిలెన్స్ బృందం మంగళవారం మధ్యాహ్నం సంఘటనా స్థలానికి చేరుకుని సమగ్ర విచారణ చేపట్టింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కవ్వాల టైగర్ రిజర్వ్, జన్నారం అటవీ డివిజన్, ఇందన్‌పల్లి రేంజ్, కవ్వాల ఫారెస్ట్ సెక్షన్ పరిధిలోని బంగారుతాండ ఫారెస్ట్ బీట్ అడవుల్లో స్మగ్లర్లు నాలుగు దృఢమైన టేకు చెట్లను రంపంతో కోశారు. ఆ తర్వాత వాటిని దుంగలుగా మార్చి ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకున్నట్లు అధికారులు గుర్తించారు.

## డాగ్ స్క్వాడ్‌తో మాదక ద్రవ్యాల తనిఖీ



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 1, (జనంసాక్షి)** బెల్లంపల్లి పట్టణంలోని టూ టౌన్ పరిధిలో మంగళవారం ఎస్సై తిరుపతి, నార్కోటిక్ డాగ్ టీం ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్‌తో మాదక ద్రవ్యాల తనిఖీ చేపట్టారు. పట్టణంలోని రైల్వే స్టేషన్, బస్టాప్, దుకాణాలు, హోటళ్ళు, పాన్ షాపులు, సినిమా థియేటర్ లలో సోదాలు చేశారు. ఈసందర్భంగా ఎస్సై తిరుపతి మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ లాంటి మాదక ద్రవ్యాలు విక్రయించినా, సేవించినా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి, డ్రగ్స్ విక్రయాలపై పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గుప్తంగా ఉంచుతామని అన్నారు. ఈకార్యక్రమంలో నార్కోటిక్ డాగ్ టీం, బెల్లంపల్లి టూ టౌన్ పోలీసులు పాల్గొన్నారు.

### ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను
## పరిశీలించిన నిర్మల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీహరి రావు



**సారంగాపూర్,సెప్టెంబర్1(జనం సాక్షి)** నిర్మల్ 2026 ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా అనామలీన్‌నో మ్యాపింగ్కు సంబంధించిన నోటీసులు అందుకున్న ఓటర్లకు అవగాహన కల్పించేందుకు నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరిరావు బీరవెల్లి, ప్యారామూర్ గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ సవరణ ప్రక్రియలో భాగంగా ఓటర్లకు అందిన నోటీసుల వివరాలను ఆయన పరిశీలించారు. నోటీసులు అందుకున్న ఓటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సంబంధిత పత్రాలను సమర్పించి తమ ఓటు హక్కును నిర్ధారించుకోవాలని ఆయన సూచించారు. ఓటర్ల జాబితాలో పేర్లు, వివరాలను పరిశీలించుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు. గ్రామాల్లో ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, అనామలీస్, నో మ్యాపింగ్ అంశాలకు సంబంధించిన వివరాలను నాయకులు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది, సర్పంచులు వరలక్ష్మి, లక్ష్మణ్. కాంగ్రెస్ పార్టీ బీఎల్ఎ లు సిరాజొద్దీన్, శ్రీధర్, సాయన్న, నిర్మల్ మున్సిపాలిటి కోఆప్షన్ సభ్యుడు గాజుల రవికుమార్, నాయకులు భూమారెడ్డి, శ్రీనివాస్రెడ్డి, రాజేశ్వర్, గంగాధర్, మషీర్, మధుకర్, లింగారెడ్డి, రవీందర్రెడ్డి, మహిపాల్, విలాస్రావు, సోహెల్, మల్లేష్, భోజన్న తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎస్ రద్దుకై రెవెన్యూ సిబ్బంది నిరసన




**సిర్పూర్ టి సెప్టెంబర్ 01(జనం సాక్షి):** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట రెవెన్యూ ఉద్యోగుల, నిరసన. కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ సిపిఎస్ విధానాన్ని తక్షణమే రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని ఓపిఎస్, పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట రెవెన్యూ ఉద్యోగులు, నిరసన ప్రదర్శన చేపట్టారు. తెలంగాణ ఎంప్లాయీస్ జేఏసీ పిలుపు మేరకు ఉద్యోగులు సెప్టెంబర్ 1వ తేదీని పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ ఈ ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం సీపీఎస్‌ను తక్షణమే రద్దు చేసి, ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. భోజన విరామ సమయంలో కార్యాలయం వెలుపలికి వచ్చిన సిబ్బంది అందరూ, నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీపీఎస్, విధానం వల్ల పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఎలాంటి ఆర్థిక భద్రత ఉండడం లేదని, జీవితాంతం ప్రభుత్వానికి సేవలందించిన ఉద్యోగుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేయడం సరికాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని, లేనిపక్షంలో భవిష్యత్తులో ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని ఉద్యోగులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని రెవెన్యూ అధికారులు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, వీఆర్ఏలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు హక్కు కోల్పోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి:శ్రీహరి రావు



**నిర్మల్ బ్యూరో ,సెప్టెంబర్ 01 (జనంసాక్షి)** ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా ముసాయిదా ఓటరు జాబితాలో అర్హులైన ఏ ఒక్కరి పేరు కూడా తొలగిపోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి కూచాడి శ్రీహరి రావు కోరారు. మంగళవారం సారంగాపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభలకు ఆయన హాజరై మాట్లాడారు. ముసాయిదా జాబితాలో పేర్లు, వివరాల్లో తప్పులు ఉన్నా, ఇతర సమస్యలు ఉన్నా సంబంధిత ఆధారాలతో అధికారులను సంప్రదించి సరిచేసుకోవచ్చని తెలిపారు. ఓటర్లెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరి ఓటు జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రజలకు అందుబాటులో ఉండి ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు. బీఎల్‌వోల ద్వారా నోటీసులు అందుకుంటున్న ఓటర్లకు అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సరైన సమాచారం లేకపోతే అర్హులైన వారి ఓట్లు తొలగిపోయే ప్రమాదం ఉందని, ఈ విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

# హియరింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ కె.హరిత




**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 01(జనంసాక్షి ):** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా అనమలిస్ జాబితా, మ్యాపింగ్ కాని ఓటర్లకు అందజేసిన నోటీసుల హియరింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో చేపడుతున్న హియరింగ్ ప్రక్రియ, నోటీసులు, రిజిస్టర్లు, ఓటర్లు అందిస్తున్న ధ్రువపత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో గల ఓటర్లకు నిర్ణీత గడువులోగా నోటీసులు అందజేసి హియరింగ్ ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. సంబంధిత నోటీసులు అందుకున్న ఓటర్ల నుండి అవసరమైన ధ్రువపత్రాలను స్వీకరించి బూత్ స్థాయి అధికారి యాప్ లో నమోదు చేయాలని, బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి నోటీసులు అందజేసి ఓటర్ల నుండి రసీదులు తీసుకోవాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకూడదని, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రియాజ్ అలీ, రెవెన్యూ సిబ్బంది, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాలు గల పిల్లలను పాఠశాలలలో చేర్పించండి

## జిల్లా విద్యాశాఖ అధికారి ములుగు ఏ సిద్ధార్థ రెడ్డి.




**గోవిందరావుపేట సెప్టెంబర్ 01(జనం సాక్షి)** :మంగళవారం రోజున గోవిందరావుపేట మండలంలోని పీఎస్ఆర్ గార్డెన్ యందు జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో సమ్మిళిత విద్య పై ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులు, ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్లు,కంప్యూటర్ ఆపరేటర్లు,క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు. నాన్ టీచింగ్ స్టాఫ్ కి ఒకరోజు అవగాహన సదస్సు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ సిద్ధార్థ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డిఇఓ సిద్ధార్థ రెడ్డి. మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలని స్థానిక పాఠశాలల్లో చేర్పించాలని వారి భవిష్యత్తు బాధ్యత విద్యాశాఖ తీసుకుంటుందని వారు అన్నారు.ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ప్రతి మండలంలో భవిత కేంద్రాలు, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు ఉన్నారని,మీ పిల్లలలోని లోపాలను వైకల్యాలను గుర్తించడంలో మీరు వారిని సంప్రదించవచ్చని వారు అన్నారు. ప్రతి పిల్లవాడు అద్వితీయుడే అని ప్రతి ఒక్కరిలో అంతర్గతంగా ఏదో ఒక విభాగంలో నైపుణ్యం దాగి ఉంటుందని దానిని గుర్తించి వారిలోని ప్రతిభను ప్రోత్సహించాలని ఈ సందర్భంగా వారు అన్నారు.అనంతరం సమగ్ర శిక్ష కమ్యూనిటీ మొబిలైజింగ్ కోఆర్డినేటర్ గుల్లపెల్లి సాంబయ్య. మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం సమగ్ర శిక్ష. అలింకో వారి సహకారంతో ప్రతి సంవత్సరం ఉపకరణాల నిర్ధారణ శిబిరం నిర్వహించి అవసరమైన ఉపకరణాలు పిల్లలకు అందజేస్తున్నామని, ఈనెల 8వ తేదీన మళ్లీ ఇటువంటి క్యాంప్ నిర్వహించబడుతుందని వారు అన్నారు.ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను విధిగా పాఠశాలలకు పంపాలని, వారికి రవాణా భత్యం అందజేయబడుతుందని విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీయడానికి స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు. పాఠశాల ఉపాధ్యాయులు కృషి చేస్తారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు సైకం శ్రీనివాస్ రెడ్డి, బి శ్యామ్ సుందర్ రెడ్డి, ఉల్లాస్ కోఆర్డినేటర్ పీర్ల కృష్ణ బాబు, స్థానిక మండల విద్యాశాఖ అధికారి గొంది దివాకర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల గోవిందరావుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సోమారెడ్డి లతో పాటు జిల్లాలోని స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ఆర్పీలు, మండల విద్యా వనరుల కేంద్రం లోని ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లతో పాటుగా ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# విద్యార్థులకు యూనిఫామ్, షూస్ పంపిణీ

## జిల్లాగ్రంధాలయ చైర్మన్



ఎస్ పాఠశాల మహదేవపూర్ విద్యార్థులకు యూనిఫామ్, షూస్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు స్థానిక సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్ అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వంనుండి విద్యర్థులకు ఉచితంగ అందిస్తున్న యూనిఫామ్ షూస్ ను వినియోగించాలని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకుకోని ఒక గోప్పవిద్యవతులుగా ఎదిగి విద్య బోధించే ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులకు మంచీ పేరును తీసుకురావాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబుసూచించారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు మద్కమధు. ఉపాధ్యాయురాలుసరిత, ఐకేపీ ఎపియం రాజయ్య. మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోతరామకృష్ణ.పిడి పూర్ణిమ. ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాధనానికి లెక్క చెప్పాలి.. పదవికి రాజీనామా చేయాలి



**వాజేడు సెప్టెంబర్ 1 ( జనం సాక్షి)** ములుగు జిల్లా వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ సమక్షంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రజాధనానికి లెక్క చెప్పాలని, ప్రజలకు దూరంగా ఉంటున్న ప్రధాన ప్రతిపక్ష నాయకుడు వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వాజేడు మండల కాంగ్రెస్ పార్టీఆధ్వర్యంలో మంగళవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వాజేడు ఊరు చివర బ్రిడ్జి నుండి మండల కేంద్రంలోని అన్ని వీధుల్లో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కాకర్లపూడి విక్రాంత్ మాట్లాడుతూ.. దేశంలో ఏ ప్రతిపక్ష నాయకుడైనా ప్రజలకు దూరంగా ఉంటూ, సుమారు 1000 రోజులుగా ఫామ్‌హౌస్‌కే పరిమితమైన పరిస్థితి ఉందా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం విఫలమైతే ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించాల్సిన ప్రధాన ప్రతిపక్ష నాయకుడే ప్రజలకు దూరంగా ఉంటే ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర ఏమిటని నిలదీశారు. గత మూడు సంవత్సరాలుగా ప్రజల సొమ్ము రూ.22 కోట్ల 24 లక్షల 40 వేల మొత్తాన్ని తీసుకుంటూ ప్రజలకు ముఖం చూపించని వ్యక్తి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారని తెలిపారు. ఈ డిమాండ్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు మండల కేంద్రాల్లో మోటార్‌సైకిల్ ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు వాస్తవ పరిస్థితులను వివరించాలని సీఎం కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ చెన్నం ఎల్లయ్య పూసూరు సర్పంచ్ దబ్బగట్ల సుమన్ మునుమూరు సర్పంచ్ మడకం సుభద్ర యువ నాయకుడు కళ్యాణ్ కాంగ్రెస్ నాయకులు ఎస్కే కాజావాలి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గౌరారం సర్వేశ్వరరావు నల్లగాసి రమేష్ నాగారం మాజీ సర్పంచ్ ఆదినారాయణ అయ్యవారిపేట ఉపసర్పంచ్ కాలేశ్వరంపు సర్వేశ్వరరావు అల్లి నరేష్ నాగారం ఉపసర్పంచ్ మందపాటి సుబ్బరాజు చిన్న రామ్మూర్తి చిక్కుడు వెంకటేశ్వర్లు పశువుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

## ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్ రూ.1,18,430 నగదు స్వాధీనం



**ఏటూరునాగారం,సెప్టెంబర్ 01(జనంసాక్షి).** పేకాట ఆడుతున్న వారిపై ఏటూరునాగారం పోలీసులు దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.1,18,430 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఏటూరునాగారం ఎస్ఐ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం రాత్రి మంగపేట రోడ్డులోని చెంతల బోరు సమీపంలోని వ్యవసాయ భూమిలో కొంతమంది వ్యక్తులు గుమిగూడి పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఎస్ఐ మహేష్ ఆధ్వర్యంలో జి కృష్ణ, కె ధ్రువ, జె హరీష్, బి సుధాకర్, పి సదానందం, డి చంద్రమోహన్, అశోక్ లతో కలిసి పోలీసులు అక్కడికి చేరుకుని పేకాట స్థావరంపై దాడి చేశారు. ఈ దాడిలో ఉప్పు రాజేందర్, కుంభం రాజేష్, నర్సింహ, ఎస్కే అజ్మత్, మునిగల పూర్ణచందర్, కేశవేని వెంకన్న లను పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి పేకాటకు సంబంధించిన రూ.1,18,430 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏటూరునాగారం ఎస్ఐ మహేష్ తెలిపారు. మండలంలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# రాహుల్ గాంధీపై అక్రమంగా నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను వెంటనే ఉపసంహరించాలి

- బీజేపీ కార్యకర్తలపై కూడా కేసులు నమోదు చేయాలి:
- మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే మురళి నాయక్,
- డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్



**మహబూబాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 01(జనం సాక్షి):** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై దురుద్దేశపూర్వకంగా నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని, ఉత్తరాఖండ్‌లో జరిగిన ఘటనకు సంబంధించి బీజేపీ కార్యకర్తలపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్, డీసీసీ అధ్యక్షురాలు భూక్యా ఉమా మురళి నాయక్ పాల్గొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకుడి గొంతును అణిచివేయడానికి కేసులు, బెదిరింపులు, దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించడం సరికాదన్నారు. రాహుల్ గాంధీపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఉత్తరాఖండ్‌లో జరిగిన ఘటనలో వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు, చట్టాన్ని ఉల్లంఘించిన బీజేపీ కార్యకర్తలపై కూడా సమానంగా కేసులు నమోదు చేసి నిష్పక్షపాతంగా విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. చట్టం అందరికీ సమానమేనని, అధికార పార్టీకి ఒక న్యాయం, ప్రతిపక్షానికి మరో న్యాయం ఉండకూడదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పరిరక్షణకు, రాజ్యాంగ విలువలకు కట్టుబడి పోరాడుతుందని నాయకులు తెలిపారు. ప్రజాస్వామ్య హక్కులపై ఎలాంటి దాడి జరిగినా కాంగ్రెస్ పార్టీ ప్రజల తరఫున నిలబడి పోరాటం కొనసాగిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెల్లంకొండ శ్రీనివాస్, సమ్మిగౌడ్,బాలాజీ, అశోక్ గౌడ్, జిల్లా నాయకులు ఎడ్ల రమేష్, నిమ్మల శ్రీనివాస్, పద్మం ప్రవీణ్, అరుణ్ కుమార్, వంశీ నాయక్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్ నాయక్, మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి: షీ టీమ్



**ఏటూరునాగారం,సెప్టెంబర్ 01(జనంసాక్షి).** మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్‌లో సైబర్ నేరాలపై షి టిమ్ మండల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. సైబర్ నేరాలు జరిగే విధానాలు దానిపై మనం ఎలా స్పందించాలి అనే దాని గురించి ప్రజలలో అవగాహన తెలియజేస్తూ సైబర్ నేరాలకు లోను గాకుండా ముందస్తుగా జాగ్రత్తలు తెలియజేస్తూ ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకు అవగాహన కల్పిస్తున్నారు షి టీం సభ్యులు తెలిపారు. మీ అకౌంట్ నుంచి ఫోన్ ద్వారా సైబర్ నేరాలు జరిగితే 1930 నెంబర్ కు కాల్ చేయాలని తద్వారా డబ్బులు తిరిగి పొందవచ్చునని అన్నారు. డిజిటల్ అరెస్ట్ అనేది లేదని అలాంటి ఫోన్ కాల్లకు స్పందించకూడదని, మైనర్లకు పెళ్లిళ్లు చేస్తే 112కు కాల్ చేసి తెలపాలని, మహిళలపై అసభ్య ప్రవర్తనలు చేస్తే 181 కాల్ చేసి తెలుపగలరని షి టీం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సమ్మలాల్, కానిస్టేబుల్ బాలకృష్ణ, మేరాజ్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# రాయితీలు వదలద్దు, లాభాలు అందుకోండి

## రైతులకు ఉద్యాన అధికారి బివి రమణ పిలుపు



**ముథోల్, సెప్టెంబర్ 1(జనం సాక్షి)** ముథోల్ మండలంలోని విట్టోలి మరియు తరోడా గ్రామాలలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి బి.వి.రమణ పర్యటించి రాయితీలు వదలద్దు, లాభాలు అందుకోండి అని రైతులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయా గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న బిందు సేద్య పరికరాలు, ఆయిల్ పామ్ పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయిల్ పామ్ సాగుతో రైతులకు కలిగే లాభాలు, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, బిందు సేద్యం వల్ల కలిగే ప్రయోజనాల గురించి రైతులకు వివరించారు.రైతులందరూ ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని, తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి సాధించే బిందు సేద్యాన్ని, లాభసాటి ఆయిల్ పామ్ సాగును చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట డివిజన్ ఉద్యాన అధికారి జావిద్ పాషా, ఉద్యాన విస్తరణ అధికారి మోహిని మియా, ఆయిల్ పామ్ ఏరియా మేనేజర్ ఆకాష్, రైతులు పాల్గొన్నారు.

# పీఆర్‌సి అమలు చేయాలనీ నిరసన




**కౌటాల సెప్టెంబర్ 01 జనం సాక్షి** రాష్ట్ర జేఏసి పిలుపు మేరకు సెప్టెంబర్ 01తేదీని తెలంగాణ పెన్షన్ విద్రోహ దినంగా భావిస్తూ,పాత పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలోని ఉద్యోగులు నిరసన తెలిపారు. 6పెండింగ్ డిఏలు కూడా అమలు చేయాలనీ, ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర జెఎసి ఎలాంటి పిలుపు ఇచ్చిన పాల్గొని ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకు వస్తామని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దారు ప్రమోద్, హరిలాల్, సీనియర్ అసిస్టెంట్ – దేవేందర్.ఆర్ఐ,దేవేందర్, జూనియర్ అసిస్టెంట్ నారాయణ, హరి, విట్టల్, జీపిఒ, అంకులు, కారయ్య, సమ్మయ్య, శ్రావన్.రికార్డ్ అసిస్టెంట్‌లు, అటెండర్లు,పాల్గొన్నారు.

# తాండూర్ మండల కార్యాలయం ఎదుట ఉద్యోగుల నల్ల బ్యాడ్జీల నిరసన



**తాండూర్, సెప్టెంబర్ 01(జనం సాక్షి)** టీజీజేఏసీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మంగళవారం రోజున తాండూర్ మండల కార్యాలయ ఉద్యోగులు పెన్షన్ విద్రోహ దినోత్సవాన్ని పురస్కరించుకుని నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. తాండూర్ ఎంపీడీఓ శ్రీనివాస్ నేతృత్వంలో మండల కార్యాలయం ఎదుట ఈ నిరసన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా ఉద్యోగుల వేతన సవరణను వెంటనే అమలు చేయాలని, నూతన పింఛను విధానాన్ని రద్దు చేసి పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఆరు (6) కరువు భత్యాల విడుదల చేయాలని, ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయడంతో పాటు రూ. 12 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు మరియు పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతును తెలిపారు.

# సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్‌ను అమలు చేయాలని డిమాండ్



**ఉట్నూర్ సెప్టెంబర్1(జనంసాక్షి):** ఉద్యోగ ఉపాధ్యాయుల సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీటీఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాధవ్ చంద్రకాంత్ అన్నారు. మంగళవారం టిటిఎఫ్ జిల్లా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శాఖ ఆధ్వర్యంలో ఉట్నూర్ ఐటిడిఎ కార్యాలయం ఎదుట మాహా ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా టిటిఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాదవ్ చంద్రకాంత్ మాట్లాడుతు ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సితో పాటు పేండింగ్ లో ఉన్న ఆరు డిఏలను వేంటనే ప్రకటించాలని అదే విధంగా పదోన్నతులు బదిలీలు మార్గదర్శకాలు విడుదల చేయాలని ప్రభుత్వం వరంగల్ డిక్లరేషన్ ప్రకారం ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలని,సిపిఎస్ రద్దు చేసి పాత పేన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఐటిడిఎ ద్వారా ప్రత్యేక డియస్సి నిర్వహించి గిరిజన నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య ఆతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాటొడ్ గణేష్ జిల్లా అధ్యక్షుడు జాదవ్ రవిందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చవాన్ నరేష్ గౌరవ అధ్యక్షుడు జాదవ్ సురేష్ జాదవ్ మురళి రాథోడ్ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ గణేష్ కుమార్ గజేందర్ ఉత్తమ్ రామారావు వైస్ చైర్మన్ ప్రవిన్ పవన్ లాల్ రంజిత దిలీప్ కుమార్ సురేందర్ ప్రకాష వివిధ సంఘాలు రాష్ట్ర నాయకులు గారు రాథోడ్ గణేష్ రవింద్ర జిల్లా నాయకులు రవిందర్ ప్రకాష్ జిల్లా మండలం నాయకులు ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీపై అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణుల నిరసన

## డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ.



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 01(జనంసాక్షి ):** ఉత్తరాఖండ్‌లో లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కుట్రపూరితంగా నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలని కొమరం భీమ్ ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, ఆసిఫాబాద్ నియోజకవర్గం ఇంచార్జి అజ్మీరా శ్యాంనాయక్ డిమాండ్ చేశారు.జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఆసిఫాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ దళితులు, బహుజనుల హక్కులు, సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ నిరంతరం పోరాడుతున్నారని, అలాంటి నాయకుడిపై రాజకీయ కక్షతో కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ప్రతిపక్ష నాయకుడు ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా కేసులు పెట్టి గొంతు నొక్కాలని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఉత్తరాఖండ్‌లో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొన్న సభ అనంతరం అక్కడి బీజేపీ మద్దతుదారులు శుద్ధీకరణ పేరుతో పూజలు నిర్వహించడం తీవ్రంగా అభ్యంతరకరమని సుగుణక్క అన్నారు. దళిత నాయకుడు పాల్గొన్న సభ అనంతరం శుద్ధీకరణ పేరుతో కార్యక్రమాలు నిర్వహించడం అంటరానితనం భావజాలాన్ని ప్రోత్సహించడమేనని, ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని రాహుల్ గాంధీ ప్రశ్నించారని తెలిపారు. ఈ విషయాన్ని ప్రశ్నించినందుకే రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం బీజేపీ ప్రభుత్వాల కక్షసాధింపు రాజకీయాలకు నిదర్శనమని ఆత్రం సుగుణ మండిపడ్డారు. దేశంలో రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ప్రతిపక్ష నాయకుడి గొంతును కేసులతో అణచివేయాలని చూస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. రాహుల్ గాంధీపై నమోదు చేసిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేదంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల మంగ, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు హర్షద్, పంచాయతీరాజ్ సంఘటన్ జిల్లా కోఆర్డినేటర్ కోవా ఇందిరా, జిల్లా డీసీసీ కార్యవర్గ సభ్యులు, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం సభ్యులు, ఇందిరా ఫెలోషిప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఆకుల వెంకటేష్



**తాండూర్, సెప్టెంబర్ 01(జనం సాక్షి)** మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం సర్పంచుల ఫోరం నూతన అధ్యక్షుడిగా ఆకుల వెంకటేష్ ఎన్నుకోబడడం జరిగింది. మంగళవారం రోజున మంచిర్యల జిల్లా కేంద్రంలో జరిగిన సర్పంచుల సమావేశంలో తాండూరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడి ఎన్నిక నిర్వహించారు. తాండూరు మండలంలోని వివిధ గ్రామ పచాయతీల సర్పంచులు హాజరైన ఈ సమావేశంలో జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య సమక్షంలో తాండూరు మండల సర్పంచుల ఫోరం నూతన అధ్యక్షుడిగా కొత్తపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఆకుల వెంకటేష్ ఎన్నుకోవడం జరిగింది. వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు అందరి ఏకాభిప్రాయ నిర్ణయంతో కొత్తపల్లి సర్పంచ్ ఆకుల వెంకటేష్ ను మండల సర్పంచుల నూతన అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన తాండూరు మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ నాపై నమ్మకాన్ని ఉంచి, నన్ను అధ్యక్షుడిగా ఎన్నుకున్న తాండూరు మండల సర్పంచులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ సర్పంచులకు ప్రతి సమస్యలో తోడు ఉంటు, అధికారులకు సర్పంచులకు సమన్వయకారిగా నా సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య, తాండూరు మండలం వివిధ గ్రామపంచాయతీల సర్పంచులు పాల్గొన్నారు.

# బోయపల్లి గ్రామంలో అడిషనల్ కలెక్టర్ విస్తృత పర్యటన

- పాఠశాల,గ్రంథాలయం మరియు సర్వే నివేదికల తనిఖీ
- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు : అధికారులకు హెచ్చరిక

**తాండూర్, సెప్టెంబర్ 01(జనం సాక్షి)** తాండూరు మండలం బోయపల్లి గ్రామంలో మంగళవారం అడిషనల్ కలెక్టర్ అధికారుల బృందంతో కలిసి విస్తృతంగా పర్యటించారు. గ్రామంలోని ప్రభుత్వ సంస్థలను తనిఖీ చేయడంతో పాటు స్థానిక సర్వే నివేదికలను, అభివృద్ధి పనులను ఆయన నిశితంగా పరిశీలించారు.



**నాణ్యమైన విద్యను అందించాలి:**
పర్యటనలో భాగంగా అడిషనల్ కలెక్టర్ ముందుగా బోయపల్లి ప్రాథమిక పాఠశాలను, స్థానిక గ్రంథాలయాన్ని సందర్శించారు. పాఠశాల విద్యార్థులతో ముచ్చటించి వారి చదువుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.

**అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి:**
గ్రామంలో బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) నిర్వహిస్తున్న సర్వే రిపోర్టులను కలెక్టర్ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులందరికీ సక్రమంగా అందేలా చూడాలని అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

**సమన్వయంతోనే గ్రామాభివృద్ధి:**
అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. బోయపల్లి గ్రామాభివృద్ధిలో సర్పంచ్ సుందిళ్ల శంకరమ్మ - భూమయ్య చొరవ చూపి ముందుండాలని సూచించారు. ప్రజల సంక్షేమం కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాండూరు మండల ఎంపీడీవో శ్రీనివాస్, డిప్యూటీ ఎమ్మార్వో కల్పన , ఆర్ ఐ పద్మజ, గ్రామ పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి, బీఎల్ఓలు, ఉప సర్పంచ్ నల్లుల మహేష్, మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. తమ గ్రామాన్ని సందర్శించి విలువైన సూచనలు చేసినందుకు అడిషనల్ కలెక్టర్‌కు సర్పంచ్ సుందిళ్ల శంకరమ్మ - భూమయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఉద్యాన శాఖ పథకాల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష

- ఆయిల్ పామ్ సాగుతో పాటు సంరక్షణ కుడా ఉండాలి
- డ్రిప్ మెటీరియల్ సకాలంలో సరఫరా కావాలి : జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**హనుమకొండ ప్రతినిధి సెప్టెంబర్ 1 (జనం సాక్షి) :**ఉద్యాన శాఖ ద్వారా జిల్లాలో అమలవుతున్న వివిధ పథకాలపై హార్టికల్చర్ అధికారులతో మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ రివ్యూ నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లాలో ఉద్యాన శాఖ ద్వారా అమలవుతున్న వివిధ పథకాల భౌతిక లక్ష్యాలు, ఇప్పటివరకు సాధించిన పురోగతి, రైతులకు అందుతున్న రాయితీలు, పథకాల అమలు తీరును జిల్లా కలెక్టర్ క్షుణ్ణం గా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.నిర్దేశించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.రైతులు ఆయిల్‌పామ్ సాగుపై ఆసక్తి చూపుతున్న నేపథ్యంలో, ఆయిల్‌పామ్ తోటల ఏర్పాటును నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నిర్దేశించిన భౌతిక లక్ష్యాలను టీజీ ఆయిల్‌ఫెడ్, రామ్‌చరణ్ ఆయిల్‌పామ్ కంపెనీలు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.అనుమతులు పొందిన రైతులందరికీ డ్రిప్ మెటీరియల్‌ను సకాలంలో సరఫరా చేయాలని, రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాలో కొత్తగా పండ్ల తోటలు, కూరగాయల సాగు చేపట్టిన రైతులకు అందిస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాలు తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. శాశ్వత పందిర్ల పై కూరగాయల సాగు చేపడుతున్న రైతులను గుర్తించి, వారికి అందుబాటులో ఉన్న పథకాల ద్వారా రాయితీలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి పి. కమలాకర్ రెడ్డి, ఉద్యాన శాఖ అధికారులు సునీల్ కుమార్, సుష్మిత సేన్, టీజీ ఆయిల్‌ఫెడ్ మేనేజర్ శంకర్, రామ్‌చరణ్ కంపెనీ ప్రతినిధి ప్రవీణ్, ఉద్యాన విస్తరణ అధికారులు దేవేందర్, దేవరాజ్, డ్రిప్ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాజేందర్ సింగ్ పదవీ విరమణ సందర్భంగా అన్నదానం



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 1, (జనంసాక్షి)** కళాశాల కమిషనరేట్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ సింగ్ పదవీ విరమణ సందర్భంగా బెల్లంపల్లి వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలు, డయాలసిస్ రోగులు, అన్నార్తులకు భోజనం అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ -- రాజేశ్వరి మాట్లాడుతూ హైదరాబాద్ కమిషనరేట్‌లో డాక్టర్ రాజేందర్ సింగ్ అందించిన సేవలను అభినందిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అన్నదానం స్వీకరించిన వారు ట్రస్ట్ సేవలను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం, అన్నదానంతో తృప్తి పరుద్దాం అనే నినాదంతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ట్రస్ట్ వ్యవస్థాపకులు తెలిపారు. సేవే లక్ష్యం, సేవే మార్గంగా ట్రస్ట్ కార్యక్రమాలను కొనసాగిస్తామని, మానవ సేవే మాధవ సేవ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు రాజేశ్వరి జెరిపోతుల, చంద్రకళ, సేవకులు పోతురాజుల తిరుపతి, ఉప్పట్ల భీమయ్య, శ్రీనివాస్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు. అన్నదానం, సేవా కార్యక్రమాలకు సహాయం అందించదలచిన వారు ట్రస్ట్ మేనేజర్: 8106550532 ఫౌండర్: 9959269975, 9949041595 ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## నూతన సీఐని కలిసిన టేకుమట్ల బిజెపి పార్టీ నాగరాజు గౌడ్




**టేకుమట్ల సెప్టెంబర్ 01 జనంసాక్షి** టేకుమట్ల:చిట్యాలసర్కిల్ పరిధిలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ ఎడ్లపల్లి సతీష్‌ను టేకుమట్ల మండల బిజెపి పార్టీ అధ్యక్షులు గుర్రపు నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ సతీష్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ పోలీసు శాఖ అందించే సేవలకు తమవంతు పూర్తి సహకారం ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి జిల్లా అధ్యక్షులు దేశెట్టి గోపాల్, భూపాలపల్లి జిల్లా నాయకులు కూర సురేందర్ రెడ్డి, దేశెట్టి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా అఖిల్ మాల



**బచ్చన్నపేట సెప్టెంబర్ 1 ( జనం సాక్షి):** కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట పట్టణ యువజన అధ్యక్షుడిగా మల్యాల అఖిల్ మాల నియమితులయ్యారు. ఈ సందర్భంగా అఖిల్ మాల మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని తెలిపారు. పట్టణంలోని యువతను కాంగ్రెస్ పార్టీతో అనుసంధానం చేస్తూ, పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని యువత సమస్యలను నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పట్టణంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అఖిల్ మాల పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అఖిల్ మాల నియామకంపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## సహకార సంఘం నూతన సెక్రటరీగా "మధుకర్ రావు"



**పాలకుర్తి, సెప్టెంబర్ 01 (జనంసాక్షి)** పాలకుర్తి రైతు సేవా సహకార సంఘం నూతన సెక్రటరీగా పుస్కూరి మధుకర్ రావు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకు ముందు ఇక్కడ పని చేసి సత్యనారాయణ రెడ్డి ఇటీవల పదవీ విరమణ చేయగా, జనగామ జిల్లా సహకార సంఘం అధికారి కరుణ పుస్కూరి మధుకర్ రావు ను నియమించిన ఉత్తర్వుల మేరకు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మధుకర్ రావు మాట్లాడుతూ ఈ సహకార సంఘం పరిధిలోని గ్రామాల రైతులకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని అన్నారు. అంతే కాకుండా సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మధుకర్ రావు ను డిసిసిబి మేనేజర్ ప్రసాద్, ఎఫ్ఎస్సీఎస్ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి. వైస్ చైర్మన్ వేణు, డైరెక్టర్లు, బ్యాంకు సిబ్బంది. ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఘనంగా సన్మానించారు.

## నేడు, రేపు మండల స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు

**పాలకుర్తి, సెప్టెంబరు 01(జనంసాక్షి)** మండలం లోని తొర్రూరు జెడ్పీఉన్నత పాఠశాల ఆవరణలో ఈ నెల 2, 3, తేదిల్లో ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడలను నిర్వహిస్తున్నట్లు ఎంఈవో పోతుగంటి నర్సయ్య తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని వారు మాట్లాడుతూ మండల స్థాయిలో నిర్వహించే కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలలో పాల్గొనే క్రీడాకారుల ఎంపిక కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. 2న, 14 సంవత్సరాల లోపు బాల బాలికలకు క్రీడా పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ చూపిన క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. అంతే కాకుండా 3 న, 17 సంవత్సరాల లోపు బాల బాలికల క్రీడ పోటీలను నిర్వహించి క్రీడాకారుల ఎంపిక ప్రక్రియను కూడా పూర్తి చేస్తామన్నారు. ఈ క్రీడల్లో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు, గురుకుల పాఠశాలల విద్యార్థులు పాల్గొనాలని కోరారు.ఈ సమావేశంలో కార్యదర్శి కూటికంటి శ్రీనివాస్, కన్వీనర్ మామిండ్ల సోంమల్లు పాల్గొన్నారు.

# నేటి నుంచి బిఆర్ఎస్ నిరసనలు



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 1, (జనంసాక్షి)** బెల్లంపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులకు పిలుపునిచ్చారు. మంగళవారం బెల్లంపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రెసిడెంట్ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు నేటి నుంచి ఈనెల 8 వరకు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేపట్టాలని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు అమలుకాని 6 గ్యారెంటీలు, 420 హామీలను వంద రోజులలోనే అమలుచేస్తామని నమ్మించి మోసపూరితంగా గద్దెనెక్కిన రేవంత్ ప్రభుత్వం వెయ్యి రోజులు గడిచినప్పటికీ నేటివరకూ వాటిని పూర్తిస్థాయిలో అమలుచేయకుండా వంచించిందని అన్నారు. కాంగ్రెస్ 420 మోసాలపై బిఆర్ఎస్ పోరుబాట కార్యక్రమంలో భాగంగా నేటి నుంచి నియోజకవర్గంలో చేయాల్సిన నిరసన కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. ఈ నిరసన కార్యక్రమాల్లో భాగంగా నేడు బెల్లంపల్లి నియోజకవర్గకేంద్రంలో ధర్నా, బాకీ కార్డులు పంచడం, 420 అడుగుల ఫ్లెక్సీ ప్రదర్శన కార్యక్రమానికి నియోజకవర్గవ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను
# నిబంధనల ప్రకారం త్వరగా పూర్తి చేయాలి



### అదనపు కలెక్టర్ చంద్రయ్య

**తాండూర్, సెప్టెంబర్ 01(జనం సాక్షి)** మంచిర్యాల జిల్లా : తాండూరు మండలం మాదారం టౌన్‌షిప్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ ప్రక్రియను అదనపు కలెక్టర్ చంద్రయ్య స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రయ్య మాట్లాడుతూ, బీఎల్ఓలు నోటీసులను ఓటర్లకు వ్యక్తిగతంగానే అందజేయాలని స్పష్టం చేశారు. నోటీసు ఇవ్వడానికి గల కారణాన్ని, దానికి సమర్పించాల్సిన ఆధారాలను ఓటరుకు క్షుణ్ణంగా వివరించాలని సూచించారు. నోటీసుల జారీ ప్రక్రియ నుండి విచారణ పూర్తయ్యే వరకు ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. సవరణ ప్రక్రియలో ఎలాంటి నిబంధనల ఉల్లంఘన జరగకూడదని, ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ నిబంధనల ప్రకారం అత్యంత వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోత్స్న, ఆర్ఐ మురళీ, మాదారం ఉపసర్పంచ్ సూరం దామోదర్ మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణి




**కౌటాల సెప్టెంబర్ 01 జనం సాక్షి** స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థలో ప్రజలకు మరింత పారదర్శకంగా ఉంటుందని శిర్ష గ్రామ సర్పంచ్ గాండ్ల మల్లేష్ అన్నారు. మంగళవారం గ్రామ పంచాయతీ లో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ భద్రతా ఫీచర్లు, క్యూఆర్ కోడ్ వంటి ఆధునిక సాంకేతికతను వినియోగించినట్లు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్డులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అసిఫ్, రేషన్ డీలర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు

# సోహం అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులకు రోబోటిక్స్‌పై శిక్షణ

- విద్యార్థి దశ నుండే సాంకేతిక నైపుణ్యాలను అలవర్చుకోవాలి
- ఉప్పరపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయ



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 1( జనం సాక్షి):** మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించేందుకు సోహం అకాడమీ ఆధ్వర్యంలో రోబోటిక్స్‌పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుత విద్యా వ్యవస్థలో సాంకేతిక విద్యకు పెరుగుతున్న ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని విద్యార్థుల్లో రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ప్రోగ్రామింగ్, సమస్య పరిష్కార నైపుణ్యాలపై ఆసక్తిని పెంపొందించేందుకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సోహం రోబోటిక్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సోహం అకాడమీ సభ్యులు శివ, సిద్ధార్థ విద్యార్థులకు రోబోటిక్స్‌కు సంబంధించిన ప్రాథమిక అంశాలను సులభమైన పద్ధతిలో వివరించారు. వివిధ సెన్సార్లు, మోటార్లు, కంట్రోలర్లు, ప్రోగ్రామింగ్ విధానం వంటి అంశాలను విద్యార్థులకు పరిచయం చేశారు. కేవలం పుస్తకాల ద్వారా కాకుండా ప్రాక్టికల్‌గా నేర్చుకునే విధంగా శిక్షణను రూపొందించారు. విద్యార్థుల్లో క్రియేటివిటీ, లాజికల్ థింకింగ్, క్రిటికల్ థింకింగ్, టీమ్ వర్క్, సమస్య పరిష్కార నైపుణ్యాలు పెంపొందించడంలో రోబోటిక్స్ శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ మాట్లాడుతూ విద్యార్థులకు సోహం అకాడమీ రోబోటిక్స్‌పై శిక్షణ అందించడం అభినందనీయమని అన్నారు. ఉప్పరపల్లి పాఠశాలలో పాఠ్యబోధనతో పాటు సాంకేతిక, శాస్త్రీయ, సృజనాత్మక కార్యకలాపాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. విద్యార్థులు నూతన ఆవిష్కరణలను చేసి భావి భారత సైంటిస్టులుగా ఎదగాలని కోరారు. కేవలం పుస్తకాలలోని సమాచారం కాకుండా ప్రయోగపూర్వకంగా వివిధ విషయాలు నేర్చుకోవాలని తెలిపారు. పాఠశాల రోబోటిక్స్ ఇంచార్జ్ పిన్నింటి బాలాజీ రావు మాట్లాడుతూ విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రాక్టికల్‌గా అందించాలనే ఉద్దేశంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని సోహం అకాడమీ సహకారంతో నిర్వహించినట్లు తెలిపారు. రోబోటిక్స్ ద్వారా విద్యార్థుల్లో పరిశీలన, ఆలోచన, ప్రయోగం, విశ్లేషణ, సమస్య పరిష్కారం వంటి అనేక నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. రోబోటిక్స్ నేర్చుకోవడం ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మక ఆలోచన, సమస్య పరిష్కార సామర్థ్యం పెంపొందడంతో పాటు నేర్చుకోవడం -- ప్రయోగించడం, ఆవిష్కరించడం అనే విధానం అలవడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ.సునీత, రాగి శశిధర్, ఏ. ఉదయ్ కుమార్, సిహెచ్ మొగిలి, కె.మాధవి, వర్దెల్లి సతీష్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, 8 ,9 తరగతులకు చెందిన 45 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

- ఉద్యోగుల జేఏసీ చైర్మన్ గాజె వేణుగోపాల్, కన్వీనర్ ఫణి కుమార్
- వరంగల్ కలెక్టరేట్ వద్ద నిరసన ప్రదర్శన




**వరంగల్ బ్యూరో, సెప్టెంబరు 01( జనం సాక్షి)** సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం మరియు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి టి జి ఇ జేఏసీ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ కలెక్టర్ కార్యాలయంవద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శ నిర్వహించడం జరిగిందివిద్రోహ దినం ను పురస్కరించుకొని తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక మరియు పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ , సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావు, మరియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు.వరంగల్ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ గాజె వేణుగోపాల్ మరియు కన్వీనర్ ఫణి కుమార్ ఆధ్వర్యంలో అన్ని ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల,ఉపాధ్యాయ, ,పెన్షనర్ల సంఘ ల మరియు ఆఫీస్ సబార్డినేట్ నుంచి జిల్లా స్థాయి అధికారి వరకు వరంగల్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగినది. ఈ పెన్షన్ విద్రోహ దినం మహాధర్నా ఉద్యోగుల జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ గాజె వేణుగోపాల్ మాట్లాడుతూ సెప్టెంబర్ 1 2004 నుంచి నియామకం అయిన ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన సిపిఎస్ విధానంను రద్దు చేయాలని ,ఉద్యోగ ఉపాధ్యాయుల కుటుంబాలు రోడ్డున పడి చిన్న భిన్నం అవుతున్నాయని ,ఈ విధానం వల్ల ఉద్యోగుల భవిష్యత్తు అందకారంలో పడుతుందని , సిపిఎస్ ఉద్యోగులు రిటైర్డ్ అయిన తర్వాత వారికి ఆసరా పెన్షన్ అంతాకూడ పెన్షన్ రావడంలేదని ,కావున ప్రభుత్వం వెంటనే స్పందించి మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సిపిఎస్ విధానం ను తొలగించి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాని డిమాండ్ చేసినారు. ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సంఘాలన్నీ ఐక్యంగా కృషి చేయాలని వారు కోరారు. 2వ పి ఆర్ సి ని తక్షణమే అమలు చేయాలి, ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న 6 విడతల డి ఎలను వెంటనే విడుదల చేయాలి,కన్వీనర్ ఫణికుమార్ మాట్లాడుతూ మన న్యాయమైన డిమాండ్లు ఉద్యోగుల ఆర్థిక, సామాజిక మరియు సేవా ప్రయోజనాలకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వము తక్షణమే స్పందించి , వెంటనే చర్చలకు పిలిచి ఉద్యోగ, ఉపాధ్యాయ , కార్మిక మరియు పెన్షనర్ల సమస్యలు వెంటనే పరిష్కారం చూపాలని వారన్నారు.

# సమస్యల పరిష్కారానికి నిధులు విడుదల చేయండి

**బయ్యారం సెప్టెంబర్ 1 (జనంసాక్షి)** మండలంలో పలు సమస్యల పరిష్కారానికి నిధులు విడుదల చేయాలని రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరిని మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు వల్లమూడి సురేష్ కోరారు. మంగళవారం హైదరాబాదులో ఎంపీని కలిసిన ఆయన మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి తన కోటా నుండి నిధులు విడుదల చేస్తానని ఎంపీ హామీ ఇచ్చినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారంపై తాను విన్నవించిన వెంటనే స్పందించిన ఎంపీకి సురేష్ కృతజ్ఞతలు తెలిపారు.

